REGD. NO. M. 3152

24-7-53 శుక్రవారం

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

సంపుటి 25	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 30

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం

కార్యదర్శిగా శ్రీ కోదండరామరెడ్డిగారి నియామకం

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గాన్ని అధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డిగారు ప్రకటించారు. ఉపాధ్యక్షులు: ఏ. సి. సుబ్బారెడ్డి, బొమ్మా శేషురెడ్డి. ప్రధాన కార్యదర్శి: వంగల్లు కోదండ రామరెడ్డి: సంయుక్త కార్యదర్శులు: దండిమూడి దశరథరామయ్య, మన్నేపల్లి హనుమంత రావు. కార్యవర్గం: మారంరెడ్డి పాండురంగారెడ్డి, ఏ. వెంకటస్వామిరెడ్డి, వి. శ్రీనివాసులు రెడ్డి, బట్టేపాటి రామిరెడ్డి, సోమవరపు వెంకటరెడ్డి, ఇంటి కృష్ణారావు, సూకలపాటి సుందర రామిరెడ్డి, గంగవరపు తిరుపతినాయుడు, పల్లెకొండ ఓబయ్య, కూనం సర్వారెడ్డి, మిట్టపల్లి రాధాకృష్ణయ్య, కాసు మాలకొండారెడ్డి, మాకినేని నర్సయ్య, యస్. మహదేవశర్మ, కొరాబత్తిన చిన్నయ్య, మహమ్మద్ జాఫర్‌సాహెబు, యం. ఆంథోని, ఎస్. చెంచురామా నాయుడు.

కర్నూలు, తిరుపతి గాకుండా వేరొక పట్టణం?

లోక్‌పార్టీ సవరణవల్ల నిర్ణయమయ్యే అవకాశంగలదని వూహ!

తన మునుపటి కర్నూలు నిర్ణయానికి కట్టుబడి వుండుటకే ఆంధ్ర లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

తన తిరుపతి సవరణపై నిలబడుటకే లోక్ పార్టీ తీర్మానించుకుంది.

దీనితో కాంగ్రెస్ లోక్‌పార్టీల మధ్యవున్న సహకార సంబంధం, తాత్కాలికంగానైనా సరే, తెగిపోయినట్టుగా భావించుటకు వలసి వుంటుంది.

లోక్‌పార్టీ ధోరణి

ఈ విషయంలో లోక్‌పార్టీ విధానం విమర్శలకు గురియౌతున్నది. కమ్యూనిస్టులు, కొందరు ప్రజాసోషలిస్టు పార్టీవారు, కొందరు స్వతంత్రులు తీవ్రంగా ప్రతిఘటించినా, ప్రజాస్వామ్యంలో విశ్వాసంవున్న మేమంతా ఒకటేనని లోకానికి చాటుటకు కాంగ్రెస్, ప్రజా సోషలిస్టుపార్టీతోపాటు కర్నూలు నిర్ణయానికి బాధ్యతవహించిన లోక్‌పార్టీ, యింత తొందరలో ఆ నిర్ణయాన్ని త్రోసివేసి దానికి వ్యతిరేకంగా, స్వతంత్రంగా వ్యవహరించడం విమర్శకు గురికాకతప్పదు.

అటు రాయలసీమకు, యిటు సర్కారు జిల్లాలవారికి అసంతృప్తిలేకుండా తిరుపతి నిర్ణయాన్ని తాము చేయాలనవచ్చు. ఆచార్యరంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండగా తిరుపతి సూచన జరిగించవచ్చు. కాని తక్కినపార్టీలతో ఏకీభవించి కర్నూలును నిర్ణయించి, శాసనసభలో నెగ్గించి, ఇంతలో దానికి తిరుగబడడం అంతసబబుగా కనుపించదు.

ముందే వ్యతిరేకించవచ్చు

అన్నివిధాల తిరుపతి తగివుంటుందని తాము విశ్వసించినపుడు, ఆంధ్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో ఆ విషయం చర్చకు వచ్చినపుడు లోక్‌పార్టీ తిరుపతినిర్ణయానికే కట్టుబడి వుండవలసింది. అంతకుముందు రాయలసీమప్రతినిధులు తిరుపతికే తమ అంగీకారాన్ని తెల్పివున్నారు. కాబట్టి పార్టీలో వారి సహకారాన్నికూడా తీసుకొని, తిరుపతికే నిర్ణయించుటకు ప్రయత్నించి వుండవలసింది. కాని లోక్‌పార్టీ ఆ సమయంలో లొంగిపోయి తన బాధ్యతను నిర్వర్తించలేకపోయింది. ఒక్క ప్రకాశంగారులు గాకో, శ్రీ సంజీవరెడ్డిగారో చివరినిముషంలో ఆలోచించుటకుకూడా వీలులేకుండా, కర్నూలును సూచిస్తే, ఆ సమయంలో వారి నిర్ణయానికే పేరూ బలవొస్తే, వారితో ఆనిర్ణయం అవం

తరం కూడా తమ విజయాన్ని చాటుకోదలచే గాక, తమది సరైన నిర్ణయమని చాటుకొని యిప్పుడు వెనుతిరగడం వుచితంగాతోచదు.

తిరుపతి నిర్ణయానికి చెప్పుకొందిని సుముఖులుగా వుండినారు. రాయలసీమ ప్రతినిధులేగాక, నెల్లూరు మండలీయులు, సర్కారువారు కూడా దానిపట్ల సుముఖభావం కలిగివుండినారు. లోక్‌పార్టీ ఆనాడు తిరుపతికే పట్టుబట్టివుంటే, అప్పుడు ఆ నిర్ణయం నెగ్గివుండినా లేకపోయినా, యీనాడైనా వ్యతిరేకించుటకు

ఆంధ్ర రాజకీయాలు

★

[మా రాజకీయపరిశీలకుడు]

తుదిక్షణంలో ఒక్క లోక్‌పార్టీమాత్రం తిరుపతిని ప్రతిపాదించినందువల్ల కలుగగల ఫలితమేమి? అది శాసనసభలో ప్యాస్ అవుతుందా? కనీసం లోక్‌పార్టీలోవుండే సభ్యులు

కాకుండా ఏ విజయవాడో, లేక విశాఖపట్టణమో ఎన్నుకోలేక అవకాశముండవచ్చు. ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారికి, సంజీవరెడ్డిగారికి, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు విశ్వనాథంగారికి అంగీకారమయ్యే విశాఖ నెగ్గకుండేనేమో! ఆ నిర్ణయం లోక్‌పార్టీకి అంగీకారం కావచ్చుగాని, మొదటినుండి శ్రీబాగ్ ఒడంబడిక గౌరవింపబడాలని, రాజధాని రాయలసీమలో వుండాలని వ్యూహపూర్వకంగా కోరుతూ, కృషిచేస్తున్న ఆచార్యరంగా, లోక్‌పార్టీకూడా రాయలసీమ శాశ్వత విరోధాన్ని తెచ్చుకున్నట్లు వుంటుంది.

దీని విషఫలితాలు

ఇదీగాక, లోక్‌పార్టీ యీ ధోరణివల్ల యింతకాలానికి సాధించబడ్డ ప్రజాస్వామ్య పార్టీల ఐక్యత భగ్నమైపోతుంది. దీని పర్యవసానం ఆంధ్రలో ప్రజాప్రభుత్వము నేర్పడక, ప్రెసిడెంటు పరిపాలన నెలకొనుటకు, ఆ తర్వాత జనరల్ ఎన్నికలు జరుగుటకు ఆస్కారమేర్పడుతుంది. ఈ అపవాదమంతాకూడా లోక్‌పార్టీ భరించవలసివుంటుంది.

ప్రజాస్వామ్యపార్టీల మునుపటి నిర్ణయాన్ని కాదని, తిరుపతిని సూచించినందువల్ల, యిన్ని విషమసమస్యలు, క్లిష్టపరిస్థితులు పుట్టుకొస్తున్నవి. వాటన్నిటికి తాను బాధ్యత వహించి లోక్‌పార్టీ తిరుపతి నిర్ణయానికే నిలబడుతుందా? పార్టీప్రతిష్టను కాపాడుకొనుటకు, ప్రజాస్వామ్యవర్గాల సమైక్యాన్ని సుస్థిరం చేయుటకు, ఆంధ్రరాజకీయాలలో అనవసర ఆందోళనకు అవకాశం లేకుండా చేయుటకు తిరుపతి ప్రతిపాదనపై పునఃపరిశీలన గావిస్తుందో చూడవలసివుంది.

లోక్‌పార్టీ రాయలసీమ వ్యతిరేకత కోరితెచ్చుకొంటుంది

నైతికబలముండేది. కాని ఈనాడు వారిధోరణి నిలకడలేని తనంగా ప్రజలు భావిస్తున్నారు.

రంగాగారు వుండవలసింది

ఆంధ్ర రాష్ట్ర రాజధాని నిర్ణయ సమయంలో రంగాజీ ఆంధ్రదేశంలోవుండి వుండవలసింది. దాని నిర్ణయంలో తాను పాత్ర వహించవలసింది. రంగాగారు ఆనాడు యిచ్చట వుండివుంటే కర్నూలు నిర్ణయము లేదు జరిగి వుండదు. తిరుపతి తప్పక నెగ్గివుంటుందనే నా అభిప్రాయం. కాని అంత ముఖ్య సమయంలో ఆయన ముఖం తప్పించిపోయినందువల్ల

అందరైనా ఆ తీర్మానానికి ఓటుచేస్తారా?

కాంగ్రెస్‌పార్టీ సభ్యులకు ఓటింగు స్వేచ్ఛ యివ్వబడలేదు. అందువల్ల కాంగ్రెస్‌వారు— కడకు చిత్తూరుజిల్లావారైనా— తిరుపతికి ఓటు చేయుటకు వీలుండదు. శాసనసభలో తమిళ సభ్యుల బలంతో యీతీర్మానం విజయంపొందగలదా అంటే, యీ వివాదంలో వారు ప్రవేశించరేమో? రాజధానికి సంబంధించినంతవరకు మార్పుచేసే అధికారం ఒక్క ఆంధ్రశాసన సభకు మాత్రమే వున్నదని సంజీవరెడ్డిగారు ప్రకటించారు. ఢిల్లీలోని అగ్రనాయకులను సంప్రదించనిదే సంజీవరెడ్డిగారు ఆ ప్రకటన చేసివుండరు. అందువల్ల మద్రాసు శాసన

కాంగ్రెస్ లోక్‌పార్టీలమధ్య తిరిగీ తలెత్తిన విభేదాలు

కర్నూలు నిర్ణయం జరగడం, అది రంగాగారికి సుతరామూ యిష్టంలేకపోవడం, దాని పునఃపరిశీలనకు యిప్పుడు పూనుకోవడం, దానివల్ల పార్టీప్రతిష్ట దెబ్బతినడం జరుగుతున్నది.

పార్టీనాయకత్వ బాధ్యత వహించివున్నవారైనా, ఢిల్లీలోవున్న రంగాగారి సలహా సంప్రతింపు తీసుకొని వ్యవహరించవలసింది. ఆనాడు ఆలోచించి నిర్ణయం తీసుకొనివుంటే యీనాడు అవాంఛనీయమైన పరిణామాలకు ఆస్కారముండేది కాదుగదా!

ఈనాడు ఏంజరుగుతుంది?

సభలో ఆ తీర్మానం ప్యాసయినా ఫలితమేమి వుండక పోవచ్చు. యీ పరిస్థితుల్లో లోక్‌పార్టీ యీ ధోరణివల్ల తిరుపతి తీర్మానం నెగ్గే అవకాశం లేకపోగా, అటు కర్నూలువారి కోపాన్ని, యిటు సర్కారువారి ఆగ్రహాన్ని కొనితెచ్చుకున్నట్లవుతుంది.

కర్నూలు, తిరుపతిగాక మరొకదానికి దారితీస్తే!

ఇవన్నీగాక, ఎటూ శాసనసభలో రాజధాని విషయమై పునఃపరిశీలన జరుగుతుంది కాబట్టి అటు కర్నూలు, యిటు తిరుపతి

ప్రింటింగు

★ ★ ★

అన్నిరకాల అచ్చుపనులు
అందంగా, ఆకర్షణీయంగా,
సకాలంలో, సరసమైన
రేట్లకు చేసి యివ్వగలం.

జమీన్‌రైతుప్రెస్
తిప్పరాజువారివీధి — నెల్లూరు.

కలం చిత్రం :

బాధ్యత కలిగిన ప్రజా సేవకుడు శ్రీ నాగినేని

శ్రీ నాగినేని వెంకయ్యగారి పేరు వినని జమీన్ రైతు ఆంధ్రదేశంలో వుండదు. రాష్ట్ర జమీన్ రైతు సంఘ అధ్యక్షుడుగా జమీందారీ రద్దుకు అనన్యంగా కృషిచేసిన వ్యక్తి. ఒక్క జమీన్ రైతు లోనేగాక, ఆంధ్ర రైతు ఉద్యమంలో గూడా ఆయన కృషి మరవరానిది. రంగాగారు యీ వ్యాసంలో ఈ ఆదర్శ రైతు సేవకుని పాఠకులకు పరిచయం చేస్తున్నారు. రంగాగారు చెప్పినట్లు శ్రీ వెంకయ్యగారు చిరంజీవి! —సం. జ. రై.



— రచన —

ఆచార్య రంగా

ప్రజాహితార్థం సేవచేయడంలో జీవితమంతా అంకితం చేసినవారిలో గణుతికెక్కిన వారు బహుకొద్దిమంది. ఆస్తి లేక ఎందరో, విలువైన ప్రతిభలేక మరెందరో, మధ్యమధ్యనే తామే దిగిపోదలచిన పెద్దలు. గౌరవాలు లేదు పైపునకు రాకపోగా ఎంతో అర్హత యోగ్యతలు గల్గినవారిలో, ఏ యోగ్యతలూ లేనివారిలో అందుచుంటే తిరిగిచేసే రాదాపుగా అందరూ తమ ప్రజారక్షణ భారాలను దిగజార్చుకుంటూ చూస్తున్నాము. ఇన్ని పరీక్షలలో నెగ్గి, కొందరి యిరవై సంవత్సరాలనుండి, తన స్వంతకుటుంబాలపై నిండైన ప్రజాసేవచేస్తున్న అదృష్టం సంపాదించుకొన్న రైతాంగ ప్రజాసేవకులు మన నాగినేని.

ఆయనొక "పెట్టిపుట్టిన" పెద్దరైతు. తన కలిమిని ప్రజాసేవకై వినియోగించుకొనుచున్న కర్షకజీవి. వుంటుది 46 సంవత్సరాలు. ఆరోగ్యులై, శ్రమచేస్తూ అనవరతం ప్రజావసరముల దీర్చుటకై సంచారంచేస్తున్న ప్రచారకులు. ఎంతో కష్టం కల్గినా ఓర్పుగల మనిషి. ఓర్పుతో, బుద్ధికుశలతతో రైతాంగ సమస్యల గురించి పాండిత్యము పొంద ప్రయత్నించుచున్న పాఠకులు. తనకు తత్త్వశాస్త్రాలు, వివిధ విషయాలను వ్యాసంగా చేయుచున్న రీతిగా ఇతరులకు గ్రాహ్యమగునట్లు తెలుపు శక్తిపొందలేకున్నారు. పనిపట్టుదలలో తనవారిగా. మాటలద్వారా తన ధోరణిని మన రైతుపుద్యమ ముందటివారికి తెలిసివచ్చునట్లు కృషిచేయుచునే యుండును.

ప్రప్రథమంగా గ్రంధాలయోద్యమ మందు చేరెను. పరిసర గ్రామాలలో విద్యాలయాలు, గ్రంథాలయాలు స్థాపించెను. పిమ్మట తానొక జమీందారీ రైతుగనుక "మాకొద్దీ జమీందారీ బాధ" అనే రామానాయుడు మా వుద్యమ మందు చేరెను. జమీందారీరద్దు కొరకు నాలు-

అడుగులకు వచ్చునరకు, ఈనాటికి యిజాందారీ రైతులకు రక్షణ కల్గించుటకై రామానాయుడు- గారి ప్రభృతులకు కుడిభుజమై ఎంతో కార్యాలను, కష్టాలను భరించుచున్నారు నాగినేని.

ఆరోజులు అతి భయంకరమైనవి. నలువైపుల నుండి బ్రిటిషు ప్రభుత్వం యుద్ధ వ్యతిరేక ప్రచారంచేస్తున్న జాతీయవాదుల నందరిని జైళ్లకు వెదకి వెదకి పంపుచుండెను. మరొకవైపు కమ్యూనిస్టులు. ఫార్వర్డుబ్లాకు, కిసాను కాంగ్రెసు, జాతీయ కాంగ్రెసు వారల మధ్య జైళ్ళలో విపరీతమగు విరోధాలు, వాగ్వాదములు జరుగుచుండెను. జైళ్ళకు చేరిన మాలో మాకు జరుగుచుండిన పోట్లాటలు హృదయ విదారణంగా వుండేవి. అప్పుడు ఎక్కరు ఎక్కరి

ప్రక్కనున్న ప్రశ్నలే దినమంతా? ఆ సమయాన వెంకయ్యగారిని కమ్యూనిస్టులు పట్టుకొనజూచారు. తమ "క్లాసులు" కు పిల్చుకున్నారు. కూడ్క గావర్యులగు నాగయ్య తమ తెలుగు పుస్తకాల సారాంశమును భూసగ్రుచ్చినట్లు యేకరువు పెట్టుచుండగా వుంటే, తమతో చేరబోరని స్నాదంగరా అని యువ్వల్లారుచుండిరి.

ఇంతలో నన్ను 1940 సెప్టెంబరులో మద్రాసు జైలునుండి వేలూరు జైలునకు పంపిరి. వెంటనే వెంకయ్యగారు నాకడ్డకువచ్చి కమ్యూనిస్టు బోధల సారాంశము తెల్పి, వాటి వల్ల మన రైతాంగానికి కలుగగల్గు విపత్తును గొంతగా సూచించుటా, జాతీయవాదులందరికి శిక్షణాలు పెట్టమని నన్ను ప్రోత్సాహపరచిరి. అవకాశములద్వారా, కమ్యూనిస్టులకు లోబడకుండా కొందరిని కాపాడుకోగల్గితిమి.

ఇట్లా నాల్గుమాసాలు జైలు వనంలో అనంతరంగా, ప్రశాంతంగా కలిసి మెలిసివుంటిమి. అప్పుడే వారు తమబ్రాహ్మణ్యాన్ని రైతాంగోద్యమమునకు పూర్తిగా అంకితమొనర్చిరి.

క్రమంగా అఖిలభారత రైతు వుద్యమమునందు చేరినారు. రైతుకూలీ ప్రజారాజ్యాశయాన్ని శిరసావహించిరి. గ్రామీణ ప్రజల రక్షణ ప్రాథమిక ధర్మమని గుర్తించిరి.

సేవకులు రైతులు కూలీలమని చెప్పుకుంటున్నా, వాస్తవానికి రైతుకూలీల రక్షణకై తమ సర్వశక్తుల వినియోగించని సంస్థలు, శాసనసభాసభ్యులు, వివిధ రాజకీయపార్టీ నాయకులందరి మాటలో బాటు తానుమా అసంతృప్తి చెందుచున్నారు. ఏకరని గోరినా, పొందినా పదవి ప్రజలకొరకేనన్న తత్వరత తాను నిండుగా పొందిరి. కనుకనే ఆ 1938-40 లో ఈ 1949-53 లో జిల్లా బోర్డు మెంబరుగావుంటూ, తన నెల్లూరుపల్లి ఫిర్కా ప్రజలకు ఆదర్శప్రాయుడుగు సంతటి సేవ చేసిరి. ఆ నిరోధాలకర్తలుండు న్యాయశీలి భూసంగలవా? అందుకొంటుకో అపురూప సౌకర్యంలేని గ్రామంగలదా? ఎన్నో గ్రామాలకు కొత్తసౌకర్యం సంపాదించిరి. ముదకే వాటికి తన భూరికి ఎన్నో మైళ్ల పర్యంతం తాను నడచి పోవాలి. అటుల తనపూరికే పెనుకటి తాంబూలం అన్న ఆదర్శ ప్రజాసేవకులెంత మందిగలరు?

తనకు శాసనసభలకు పోవాలనే కోరిక లేకపోలేదు. ఆంధ్రశాసనసభలో రాణించగల్గు వారిలో వారొక్కరు. ఐనా తనకు అవకాశమిచ్చక మరొక్కరిని మాపార్టీ వారెన్నుకొంటే తనకంటె వుద్యమాభిమానం సేవాపరాయణతలో వారిటుల మించినవారు అనేకులున్న లేరు, తలయొగ్గిన విశ్వాసపాత్రులు. తనకు పార్టీ అవసరముపై కేంద్ర శాసనసభకు కూడ నియమముతో నిలబడమంటే, అందలి సర్వ విధాలగు కష్టముల లెక్కించక, నిలబడి, ఖర్చు లకీ, కష్టించి ప్రజలవందుకొన్న ధీశాలి.

రాష్ట్ర కాంగ్రెసును రైతాంగోద్యమమందలి వారు వదులుచున్న కష్టము, కానుకాడా గుంటూరు జిల్లా కాంగ్రెసువర్కింగు కమిటీ సభ్యులు; రాష్ట్ర వర్కింగు కమిటీకి రైతుల సంఘము తరఫున గొగ్రరాటితో బాటు ప్రతినిధులు. ఆ వివరసంవత్సరాలలో ఆ కాంగ్రెసు పోటీలలో ఎందరెందరో రైతాంగ సమస్యల మరచగల్గిరి గాని, రంగాగ్రరాటీ, నాగినేని ద్వయంమాత్రం మరువలేదు. పైపెచ్చు కాంగ్రెసుచే రైతులకు సేవచేయించుచుండిన రైతాంగ కాపలాదారులు.

వారొక మెట్టప్రాంతపు రైతు. తన వంశంలో నాలుగా 40 సంవత్సరాల క్రితం నెల్లూరుజిల్లాలో వుండెడివి. తనవూరు నెల్లూరు జిల్లా సరిహద్దుపై కలదు. తన బంధు వర్గం ఆ పాటిలి, వరికి, కనిగిరి, కందుకూరులలో

● శేషం 11 వ పేజీలో

రష్యాగూడా అమెరికా సహాయం పొందిందట!

రష్యాకు ఎప్పుడైనా అమెరికా ఆర్థిక సహాయం చేసిందా? అని కొందరు ఆశ్చర్యకరంగా ప్రశ్నించవచ్చు. దానికి మా ప్రత్యుత్తరం చాలాసార్లు చేసిందని.

1921 లో క్షామదశలో ఉన్న నాటి రష్యాప్రభుత్వం దేశవ్యాప్తమైన క్షామాన్ని ఎదుర్కొనలేక వచ్చినప్పుడు, అమెరికా రష్యాప్రజల సహాయార్థం 500 లక్షల డాలర్ల విలువగల ఆహార పదార్థాలను పంపింది.

ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం ముఖ్యముగా మధ్య, పాశ్చాత్య యూరప్‌లోని యుద్ధ బాధితులకు సహాయం చేయుటానికి గాను ఏర్పాటు చేయబడిన అమెరికా సహాయశాఖ ద్వారా ప్రెసిడెంటు హూవర్ చేసిన ఈ సహాయం తరుపరి రెండు సంవత్సరాలవరకు సాగింది. నాటి రష్యా మంత్రివర్గం అమెరికా చేసిన ఆ 'నిస్వార్థ సేవ'కు రష్యా ప్రజల తరఫున కృతజ్ఞతాపూర్వక అభినందనాలు తెలిపిరి.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆహారం, వస్త్రాలు, మందులు, సైనిక సామగ్రిల రూపములో అమెరికా పంపిన 1100 కోట్ల డాలర్ల సహాయాన్ని రష్యా స్వీకరించింది. యుద్ధానంతరం అమెరికానుంచి భూరి విరాళాలు పొందిన ఐక్యరాజ్య సమితి శాలాకు పీడిత సహాయ సంస్థ రష్యాలో యుక్రేన్, వైట్ రష్యా వెంట లైన యుద్ధ వికలిత ప్రాంతాలలో సుమారు 2500 లక్షల డాలర్లు వ్యయంచేసింది.

అమెరికాలో పౌరులు, యుద్ధ పీడితులకు సహాయంచేసే ఇతర అనధికార సంస్థలు పంపిన 1030 లక్షల డాలర్ల సహాయంకూడా రష్యా స్వీకరించింది.

అయినప్పటికీ, తూరు జర్మనీలో ఆకలిబాధకు ఉన్నవారికి ప్రెసిడెంట్ ఐసన్ హోవర్ పంపదలచుకొన్న 150 లక్షల డాలర్ల విలువగల ఆహారాన్ని మాత్రం రష్యా నిరాకరించింది.

— అమెరికన్ వార్తావళి

కాకర్ల
కావాళ్లయ్యగారి పక్షవాతనివారణిడిపో!
మా "భుజనేర్వరురసికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, మూర్ఛవాతం, చుక్కు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల కొనవలయునెనిచో వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతవరకు మేము చికిత్సచేసిన ప్రశంసాపత్రాలు కలవు—
ఒక వారంకు ఔషదము రు 7-0-0 లు ప్యాకింగ్‌పోష్టేజి వేరు.
"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222 కాకర్లవారివీధి—నెల్లూరు


శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము — నెల్లూరు.

వలసిన ఆర్థికస్తోమతును గడించుకొని, అనుకొన్న కాలములో ప్రణాళికలోని కార్యములను పూర్తిజేసి……

పంచవర్ష ప్రణాళిక అమలులో రెండు సంవత్సరాలు గడచిపోయాయి. 1951 ఏప్రిల్ 1 నుండి యీ ప్రణాళిక అమలులోకివచ్చింది. ఈ రెండు సంవత్సరాలలోనే దేశపునర్నిర్మాణం విషయంలో ఎంతో అభివృద్ధి కానవస్తుంది. ఇర్రిగేషన్, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు … వివిధ రంగాలలో ప్రణాళిక ఆశయం విజయవంతంగా నెరవేరుతుంది. గత రెండు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కార్యాలనుగూర్చి మద్రాసు మాజీ ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు విజయవాడ రేడియో నుండి సమీక్ష గావించారు. ఆ సమీక్షే ఈ వ్యాసం.

పంచవర్షప్రణాళికకు సుస్థిర పునాదులువేయాలె

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

భారత ప్రభుత్వము వెలువరించిన పంచవర్ష ప్రణాళిక ప్రపంచ దృష్టిని ఆకర్షించినది. శతాబ్దముల ఆర్థిక దారిద్ర్యమును, దశాబ్దముల రాజకీయ దాస్యమును అనుభవించు చుండిన దేశము అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసికొని అగ్రసరమగుటకు నిశ్చల సంకల్పురయి నిలిచినపుడు ప్రపంచము విస్మయమున కాక మరెట్లు చూడగలదు? నేటి అంతర్జాతీయ వ్యవహారములలో కూడా భారతదేశమునకు ప్రత్యేక ప్రముఖస్థానము లభ్యమగుచున్నది. అమెరికా రష్యాదేశముల మాయాజాలములలో చిక్కుకొనక స్వతంత్రముగ వ్యవహరించుచు మనదేశము రెండు వర్గముల సానుభూతిని పొందుచున్నది. ప్రజాస్వామిక సూత్రములపై వ్యవహరించుదేశము యిట్టి ప్రణాళికను అమలుపెట్టినది యెప్పుడును లేదు. అట్టి తొలి ప్రయత్నపు జయాపజయము లను యెప్పటి కప్పుడు పరీక్ష చేసికొనుచు ప్రజలకు యెరుక పరచవలసి యున్నది.

దేశములో నూతన సంచలనంగలిగి, ఉత్పత్తి అధికమై ఆర్థిక స్తోమతము పెంపొందగలదని ప్రజలు ఆశించుచున్నారు. సంవత్సరమునకు యిలది లక్షలచొప్పున పెరుగుచున్న జనాభా లెక్కలచే భీతిల్లు జనులకు యీ పంచవర్ష ప్రణాళికయే ఆశాజ్యోతియై కాన్పించుచున్నది. రాజకీయ స్వాతంత్ర్యము ఆర్థిక స్తోమతమును, సాంఘిక విలువలకు దారితీయుచున్న నిప్పుహ అలముకొనగలదు. అట్టి నిరాశకు తావులేదనియు, ప్రభుత్వము తలపెట్టిన పనులు నిర్విఘ్నముగ కొనసాగుచున్నవనియు ప్రజలకు చెప్పవలయుట అవసరమై యున్నది.

తొలుత చిత్తుగను, తర్వాత తుది నిర్ణయముగను యీ ప్రణాళికను ప్రకటించిరి. 1951 వ సంవత్సరం ఏప్రిల్ మొదలు 1956 మార్చి ఆఖరులోగా తలపెట్టిన కార్యకలాపములను పూర్తి చేయవలయునని ఆశయము. ఇప్పటికి రెండు సంవత్సరములు పూర్తియైనవి. సంకల్పమునకు, సిద్ధికి, కాలక్షేపకు కార్యమునకు పరస్పర సంబంధమును సమీక్ష చేయుటయే నేటియీ ప్రసంగ ఉద్దేశ్యము.

అధిక ధరలు

యుద్ధకాలములు ఆరి ఎనిమిది సంవత్సరము లైనను, యుద్ధకాలములో ఎగపెడ ధరలు క్రిందికి దిగిరాలేదు. నిలకడగా యున్న ధనిమాత్రము సంతోషము. అందువల్ల మడిపదార్థములు, ఇనుము, సిమెంటు మున్నగు తయారు కాబడిన వస్తువులు హెచ్చు ధరలకే అమ్మబడుచున్నవి. జీతములు కూలీలు హెచ్చుగనే యున్నవి. 1936 సంవత్సరమునకన్న నేటికిని మూడున్నర, నాలుగు యింతలు హెచ్చు ధరలు పెట్టి కొనుగోలుచేసి పనులు పూర్తి చేయవలసియున్నది. ఇది మన ప్రణాళికకు పెద్ద విరోధమైనను, అనుకొన్న అంచనాలకు మించి ఖర్చు అగుచున్నను కొన్ని కొన్ని పెద్ద పనులను ప్రభుత్వము పూర్తి చేయగలుగుట సంతోషకరమైన విషయము

కాందిశీక సమస్య

కాశ్మీరు సమస్య పరిష్కారము కాకుండుటయు, సైన్యపు ఖర్చులు సాలుకు 200 కోట్ల నుండి తగ్గకుండుటయు మనకు విదితమే. దేశ విభజనానంతరము కాందిశీకుల సమస్య విషాదకరమైనది మాత్రమేగాక, అధికవ్యయమునకు కారణభూతమైనది. 1953 సంవత్సరం మార్చి ఆఖరునకు 170 కోట్ల రూపాయలు వారికై వెచ్చించబడెను. ఈ సంవత్సరము 33 కోట్లు వెచ్చించుటకు ప్రభుత్వము నిర్ణయించినది. ఇవన్నీ అసాధారణ సమస్యలై ప్రభుత్వమునకు అనుకోని చిక్కులైనవిగదా! వీని నన్నిటిని పరిష్కరించుకొనుచు పంచవర్ష ప్రణాళికను దృఢనిశ్చయముతో కొనసాగించుచుండుట ఉత్సాహకరమైన విషయము.

మద్రాసు రాష్ట్రము సంబంధించినంతవరకు యీ ప్రణాళిక అమలులోకి రాకముందే, రాష్ట్ర ప్రభుత్వంవారు నిర్వహించుచుండిన తుంగభద్ర, భవాని, మలంపుజ మున్నగు నీటి పారుదల ప్రణాళికలు, మచ్‌కండ్, మెట్టూరు మున్నగు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రణాళికలు యీ పంచవర్ష ప్రణాళికలోనికి చేర్చబడినవి. వానిని పూర్తిచేయుటకు తగిన సహాయము లను కేంద్ర ప్రభుత్వము సమకూర్చును. యీ పంచవర్ష ప్రణాళికలోనికి చేర్చబడినవి. 1952 అక్టోబరులో ప్రారంభింపబడిన కమ్యూనిటీ ప్రాజెక్టులక్రింద యుక్క డిస్ట్రిక్ట్ ఆయా ప్రదేశములలో పనులు ప్రారంభించుచున్నారు. ఈ సంవత్సరము వానిపై యెక్కువ ఖర్చుపెట్టుటకై ప్రభుత్వముతాను నిశ్చయించినది.

రెండు సంవత్సరాలు ఖర్చు

ఐదు సంవత్సరములలో అంచనావేసిన మొత్తం 2069 కోట్లరూపాయలు గత రెండు సంవత్సరములలో 585 కోట్లు ఖర్చుపెట్టబడి కొన్ని కొన్ని ప్రణాళికలలోని పనులు పూర్తియైనవి. కొన్ని యీ సంవత్సరము పూర్తి కానున్నవి. మరికొన్ని ప్రారంభింపబడి పని జరుగుచున్నది. జరుగుచున్న సంవత్సరములో గత సంవత్సరముకన్న 80 కోట్లు అధికముగ వెచ్చింప నిశ్చయించారు. కావున, అయిదవ సంవత్సరము యింకా యెక్కువగ ఖర్చుచేసినగాని, అను కొన్న 2069 కోట్లరూపాయల పనులు పూర్తికావు.

పెద్ద పరిశ్రమలు

పెద్ద పరిశ్రమలశాఖలో సింద్రి ఎరువుల కర్మాగారము, చిత్తరంజన్‌లోని రైలు ఇంజన్ల కర్మాగారము, ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్, ఇండియన్ ఎక్స్ప్లోజివ్స్ లిమిటెడ్, ఆలీపూర్‌లోని పాతెముల తయారీ కర్మాగారము, యంత్రి పరికరముల ఫ్యాక్టరీ పూర్తియై, ఉత్పత్తి ప్రారంభించినవి. ఇవిగాక పెన్సి

● తరువాత 10 వ పేజీలో

ఇనాం రైతులను తిరుగా చిక్కులలో పెట్ట ప్రయత్నం


మద్రాసుప్రభుత్వ సవరణపై శ్రీ పోలిరెడ్డిగారి విమర్శ

మద్రాసురాష్ట్ర ఇనాం రైతురక్షణ సంఘ కార్యదర్శి శ్రీ ప. పోలిరెడ్డిగారు యీ దిగువ ప్రకటన గావిస్తున్నారు:-

మద్రాసు ప్రభుత్వం జూలై 1 వ తేదీ మద్రాసు ఎస్టేట్ల రద్దుచట్టము (1948) నకు సవరణబిల్లు ప్రతిపాదించినది. ఈబిల్లు త్వరలో మద్రాసు శాసనసభలో ప్రవేశ పెట్టబడబోవుచున్నది. సవరణలు- పరిహారము, సాముదాయిక భూములు, అప్పీళ్లకు సంబంధించినవైయున్నవి. మొదటి రెండు వాంశములు ఆవాక్షేపణీయమైనవి. కడపటి వాంశము మాత్రము దురదృష్టకరమైనది. ఎందువల్లనంటే ఇంతకుముందే ముగిసిన అధ్యాయంపై అనేక వాజ్యపు చిక్కులను తిరుగా ప్రారంభింప జేయుచున్నది.

ఎస్టేట్ల రద్దుచట్టంక్రింద నియమింపబడిన సెటిల్‌మెంటు ఆఫీసర్లు గ్రామాలు ఇనాం ఎస్టేట్లు అవునా కాదా అని నిర్ణయించవలసియున్నారు. మొదటివి రద్దుచేయబడి ఇక్కడు రైత్వారీ గ్రామాలలో కలిపివేయబడ గలవు. మిగతావి (అనగా 1936 ఇనాములు) మార్పి శాసనం చేయబడవలసి వున్నది. 4 లేక 5 సంవత్సరాలుగా సెటిల్‌మెంటు ఆఫీసర్లు యీ విచారణ సాగిస్తూయున్నారు. ట్రిబ్యునల్స్‌కు అప్పీళ్ళు చేయబడినవి. వాటిలో చాలా పరిష్కారమయ్యాయికూడా. ఈ చట్టంక్రింద నష్టపడిన వారికి అనగా భూస్వాములు రైతులు అప్పీలు చేసికొనుటకు అవకాశమున్నది. అదికూడా రెండుమాసముల లోపుగానే సెటిల్‌మెంటు ఆఫీసర్లముందు జరిగిన విచారణలు క్రమబద్ధంగా దాఖాలు వుండినవి. ఇరుపక్షాలు వారివారి వాదనలు చేసికొన్నారు. ఇవ్వబడిన వుత్తరువులతో సంతృప్తిచెందారు. అనేక సందర్భాలలో ఆ గ్రామాలు ఇనాం ఎస్టేట్లని ప్రకటింపబడినప్పుడు భూస్వాములుగాని ఇనాందారులుగాని అపీలు చేయలేదు. ఇవ్వబడిన పరిహారముతో సంతృప్తిచెందిరి. ఆ గ్రామాలను ప్రభుత్వం స్వాధీనంచేసికొని రైత్వారీ గ్రామాలుగా మార్చివేశారు. ఏ కొద్దిమంది భూస్వాములో ట్రిబ్యునల్‌కు అప్పీలుచేశారు. గత రెండు మూడేండ్లలోను సెటిల్‌మెంటు ఆఫీసర్లుచేసిన

● తరువాత 10 వ పేజీలో



ఆరోగ్యకరమైన తలచమురు

వివా వెంట్రుకలే వివా రూపము!

వెంట్రుకల ఆలంకరణలో అజాగ్రతచూపిన మీ రూపమును విహీనపరచును. మృదువైన, పొడుగాటి, మరియు సమృద్ధిగా గల వెంట్రుకలుగల యువతుల చూచి మీరు అసూయపడనవసరములేదు



కామినియా నూనె (రిజిష్టర్డు)

నీసానొకదానికి ఆర్డరుయిచ్చి చూడండి. అద్భుతముగా పనిచేయును ఇది మంచి ఆరోగ్యకరమైన తలచమురు.

రెండుఅణాల స్టాంపులు పంపినచో ఉచితముగా పంపబడును

అన్నిచోటుల అమ్మబడుచున్నది.

Sole Agents: Anglo Indian Drug & Chemical Co, Post Box 2082, Bombay-2.

ఫ్రాన్సులో ప్రభుత్వముల పతనానికి కారణం?

మంత్రివర్గాలు స్థిరంగావుండాలంటే రాజ్యాంగం పునఃపరిశీలన గావాలె

ఫ్రెంచివారు బ్రిటిష్‌పార్లమెంటరీ విధానాన్ని తమ స్వకీయులకు తగినట్లు ఒకనాటనుండి తెప్పించుకొనిరి. కాని అందలి కొన్ని ప్రతిబంధకాలు అలానే వుండిపోయినవి. అవేమనగా:

1. సభ్యులు కొత్తకర్తవ్యులను ప్రతిపాదించుటపై నిషేధము. ఈ నిషేధము 1706 నుండి బ్రిటనులో అమలులో వుండియున్నది.

2 అసెంబ్లీలో విశ్వాసరాహిత్యమేర్పడినను నిర్ణయించుటలో ప్రభుత్వముయొక్క పాత్ర.

3. అతి ముఖ్యమని భావించబడిన సమస్యపై అసెంబ్లీ ప్రభుత్వమును మైనారిటీలో వుంచినప్పుడు అసెంబ్లీని రద్దుచేయుటకు ప్రభుత్వానికిగల హక్కు.

యుద్ధానంతరం 1946 లో నిర్ణయించబడిన నాల్గవ రిపబ్లికు రాజ్యాంగము, 1875 నుండి అమలులో యుండిన మూడవరిపబ్లికు రాజ్యాంగముకంటె ఎందువల్ల మిక్కిలి చెడ్డదో కొందరు వివరించవలసియున్నది.

1946 రాజ్యాంగము కమ్యూనిస్టులు, సోషలిస్టులు, క్రిస్టియన్ డెమోక్రాట్స్ (యం. ఆర్. పి) తో కూడిన అధిక సంఖ్యాకులచే కోరుకొనబడినట్టిది. ఈ మెజారిటీ పరతంత్రులు తమ దేశమునాక్రమించిన కాలములో శత్రు నిరోధమునకై నిశ్చయమైన వివిధ ముఠాలచే ఏర్పరుపబడెను.

రష్యాపై హిట్లరు దురాక్రమణ అనంతరం 1941 లో ప్రతిఘటనోద్యమంలో కమ్యూనిస్టులు చేరిరి. ప్రతిరోధములో కమ్యూనిస్టులు దృఢతరమైనవారు. వారి వాస్తవ యుద్ధోద్దేశ్యమైన సోవియట్ రష్యా క్షేమాభిలాషను వారు దాచగలిగిరి. ఎందుకనగా హిట్లరుకు దెబ్బ తీయాలనే తక్షణమైన రష్యావారి స్వప్రయోజనమే ఫ్రాన్సుదికూడా అయియుండెను.

1940 లో ఫ్రాన్సు ఓటమికి బాధ్యతవహించిన ప్రభుత్వపాలనా విధానాన్ని త్రోసివేయాలని, ప్రతిఘటనోద్యమంలోని తదితర ముఠాలైన సోషలిస్టులు, క్రిస్టియన్ డెమోక్రాట్సు కొంతవరకు రాడికల్సు, మోడరేట్సు కూడా అభిప్రాయమును కలిగియుండిరి. కాని బాధ్యతగల మంత్రులు, అసెంబ్లీలు "పైనిప్రతాపములు" గూర్చి శ్రద్ధగా కాలగతి చెందిన ఊహాలను కల్గియున్నందువల్లనే ఈఓటమి సంభవించినదని వారు గుర్తించరైరి.

కావున ప్రతిఘటనోద్యమం ప్రధాననినాదము "చట్టసమ్మతమైన విప్లవం" గా వుండెను.

మూడవ రిపబ్లికు రాజ్యాంగముయొక్క లోపము మంత్రివర్గముల అస్థిరతయే. 69 సంవత్సరములలో 107 ప్రభుత్వాలేర్పడడం జరిగింది.

ప్రభుత్వముయొక్క అధికారములను పెంచుటద్వారా, అసెంబ్లీలపై ప్రభుత్వం పట్టుదలను హెచ్చుచేయుటద్వారా తీవ్రమును సవరించుటద్వారా 1946 రాజ్యాంగ

> **పాల్ రెనో**
>
> రెనో నేటి ఫ్రాన్సు ప్రముఖనాయకుల్లో ఒకరు. పాల్ రెనో 1940 లో ఫ్రాన్సుకు ప్రధానమంత్రిగా యుండిరి. హిట్లరు జర్మనీకి బద్ధవిరోధిగా యుండినందున నాటి ఫ్రాన్సు ప్రధానమంత్రి పెటైనుచే నున్నూ, నాజీలచేత నున్నూ యుద్ధ కాలంలో అనేక సంవత్సరాలు ఖైదు చేయబడెను.
>
> గతమాసం ఫ్రాన్సుకు నూతన ప్రధానిని ఎన్నుకొనుటకు ఏల సాధ్యపడలేదో, ఫ్రాన్సులో పలుమారు ప్రభుత్వాలెందుకు మార్పబడుతున్నవో పాల్ రెనో ఈ వ్యాసంలో వివరించారు.

మును రచించిన మూడుపార్టీల ప్రభుత్వము యొక్క అధికారములను మరీ తగ్గించుటద్వారా ఉద్యోగము అధికము చేయబడినది.

శాసనాధికారమునందలి ఏ కొద్దిభాగమును ప్రభుత్వమునకు తాత్కాలికపద్ధతిపైగాని నిర్ణీత ఆశయమునకుగాని సంక్రమింపజేయుకూడదని నేషనల్ అసెంబ్లీని వారు యాజ్ఞాపించిరి.

అట్టి అధికార నిరోధము వల్లనే రెండు ప్రపంచయుద్ధాలలోను ఫ్రాన్సుకు కెందవలసిన ద్రవ్యం పునఃప్రాప్తి సాధ్యమైనది. "పార్లమెంటు నియమిత ప్రభుత్వము"ను సృష్టించుటద్వారా అసెంబ్లీని రద్దుచేయుటకు హక్కులేకుండా చేయుటవల్ల పరిస్థితి క్లిష్టమైంది.

తమ విప్లవమును నిరోధించుశక్తి ఫ్రాన్సు కోల్పోవునట్లు చేయుచూ కమ్యూనిస్టులు తమ ఆశయము కొనసాగించుచుండిరి.

సోషలిస్టులు, క్రిస్టియన్ డెమోక్రాట్సు శ్రద్ధగా అనుసరించిరి. రాడికల్సు, మోడరేట్సు మాత్రమే 1946 రాజ్యాంగానికి విరుద్ధంగా వోటుచేసిరి.

పార్లమెంటరీ విధానము సరిగ్గా పనిచేయుటకు అసెంబ్లీని రద్దుచేయుటకుగల ప్రభుత్వముయొక్క హక్కు చాలా ప్రధానమైన సాధనము. కాని ప్రస్తుతపు రాజ్యాంగములో పానికిరాకుండునట్లుగా ఎన్ని ప్రభుత్వాలపైనా అసెంబ్లీ పట్రోయగలదు.

అసెంబ్లీని రద్దుపరచే ఈహక్కు, వాస్తవంగా బూటకమైన విధంగా వివరణములతో కూడిన షరతులకు అప్రధానముగ చేయబడినది.

పార్లమెంటరీ జీవితం, పదవులలోనున్న వారికి వ్యతిరేకంగా కొందరు అధికార వాంఛితులు సాగించే మూర్ఖమైన కుట్రగా తయారైంది. ఒక ప్రభుత్వపతనంతో, ఓటమికొరిన మంత్రులస్థానాలు మరికొందరు డెప్యూటీలకు ఒక దామ్పుగా పరిణమించినది.

నాల్గవ రిపబ్లికు పాలనములో ఎనిమిది సంవత్సరాల్లో 18 మంత్రివర్గముల పతనం

● 9 వ పేజీలో

యూరప్‌లో ఎక్కువవుతున్న జాతీయభావం!

పరరాజ్యాల ప్రమేయానికి సర్వత్రా ప్రతిఘటన!

> **వాల్టర్ లిప్‌మ్యాన్**

ఇటీవల వాషింగ్టనులో సమావేశమైన విదేశాంగమంత్రులు ముగ్గురుకూడ ఏకాభిప్రాయాన్ని ప్రదర్శించారని భావించారు. కాని వారు అతిక్లిష్టమైన విషయాన్ని చర్చించకొనే వాయిదా వేయడం జరిగింది. ఇలాగువ చేస్తా పోయినచో ఆ సమస్య ఒకనాటికి పరిష్కారం కాకుండా పోతుందా అని వారాశించినట్లు గోచరిస్తున్నది. యూరప్‌లో జర్మనీతోసహా యటు పశ్చిమ భాగంలోను అటు తూర్పు ప్రాంతంలోను అనేక పరిణామాలు నిరంతరం కలుగుతూవున్నవి. వీటిదృష్ట్యా వారి విదేశ విధానమునుగూర్చి పునర్విమర్శ, పునఃపరిశీలన చేయజాలకపోయారు.

విదేశాంగమంత్రులు దీన్ని నిర్వహించుటకు చాల కష్టమైన కార్యమైయుంది. వారివారి ప్రభుత్వాలకు యూరపు ఖండముపై యుద్ధానంతరం కలిగియున్నట్టిగాని, తాము ఇటీవలవరకు వున్నట్లుగా కన్పించినట్లుగాని వుండిన పలుకుబడి నేడు లేకపోయెను. యూరపు పరిణామం చెందుతూ పోతూవున్నందున వారి పలుకుబడి కూడా క్రమంగా వశిస్తూవుంది. ఎందుకనగా విదేశఆక్రమణ, ఆధిపత్యము, సైన్యము, మధ్యవర్తిత్వముల మొదలగు జాతీయ ప్రతిఘటనోద్యమంలోనే యూపనిలాయానికి కారణమైన ప్రబలశక్తిగా తయారైంది.

యూరపు తూర్పుభాగంలో రైతులు, పారిశ్రామిక కార్మికులు సమ్మెలు చేయుచు న్నారు; కలహించుచున్నారు; తిరిగి ఎదిరించుచున్నారు; విధ్వంసక పనులకు పూనుకొనుచున్నారు. నిర్బంధ పారిశ్రామిక విధానము, సమిష్టి వ్యవసాయ పద్ధతినుండి వెనుదిరిగిపోవుచున్నారు. ఇది రష్యా తమవశ్రికా రాజ్యవిధానమునకు గుండెకాయవంటిది. సోవియట్ సామ్రాజ్య క్షేమం దృష్ట్యా క్రెమ్లిను నేతలచేత తమక్షేమానికి విరుద్ధంగా వ్యయభారంతో కూడి అవి వారిపై విధించబడినట్టివి. ఈ తమవశ్రికా రాజ్య విధానమునకు వ్యతిరేకంగా మొట్టమొదట తిరుగుబాటుచేసినది టిటో. అదేవిధంగా తూర్పు జర్మనీ, హంగేరీలలో కర్షకులు వివసించనిగా కమ్యూనిస్టులు అన్నటు తిరుగుబాటుకు లొంగిపోయారు.

యూరపు పశ్చిమ భాగములో స్వేచ్ఛాయుత ఎన్నికలపై ఆధారపడిన పార్లమెంటులున్నచోట ఏ రాజకీయ పార్టీకైనా అమెరికన్లతో ఐక్యమైయుండినచో అట్టి పార్టీ [illegible] [illegible] నది, ఒకప్పుడాపార్టీలకు నిర్దుష్టమైన మెజారిటీ యుండినది. ఇప్పుడది ప్రజలప్రాపును పోగొట్టుకున్నది. అందుకు నిదర్శనం ఫ్రాన్సు ఇటలీలలో అమెరికావారి యూరపియన్ విధానముపై ఆధారపడిన కార్యములను నిర్వహించుటకు ప్రభుత్వ నిర్వహణ కవసరమైన సంఖ్యాబలమువారికిప్పుడేమాత్రంలేదు.

అమెరికా పలుకుబడి క్షీణత

యూరపు మొత్తంపై హెచ్చు తగ్గులులేని బాహ్యదృష్టిని తీసుకొనిఎడల ప్రాక్తు పరిస్థితులకు సరిపడునట్లుకొనుటలో అమెరికన్లు నిజముపొందలేకున్నారు. తూర్పు యూరపులో ప్రతిఘటనోద్యమము చూచి సంతోషపడితే చాలదు. యూరపులో అమెరికా పలుకుబడి అతి త్వరలో క్షీణించుట వారికింపుగా లేకపోయినా కల్గనున్నంత మాత్రాన లాభం లేదు.

వారావిధంగా చేసితే వారినివారే మోసపుచ్చుకొన్నట్లు అవుతుంది. తూర్పు యూరపులో సోవియట్లు (కమ్యూనిస్టు)ల నెదుర్కొనుచున్న పశ్చిమ జర్మనీ, యూరపు సమస్యల పరిష్కారమునకు అమెరికాసహాయమును కోరుతున్నారని అనుకుంటె అనుకోవచ్చునేగాని, పూర్తిగా యది నిజమాత్రం గాదు. తూర్పు జర్మనీ ప్రతిఘటనోద్యమంలో ఎంతగానో పాల్గొనుచున్న జర్మను కార్మికులు సోషల్ డెమోక్రటిక్ ట్రేడ్ యూనియనిస్టులు. వారోపాల సైన్య నిర్మాణము కొరకుగాని, యూరపు పశ్చిమ రాజ్యాల సమాఖ్య విస్తృతి కొరకుగాని, డాక్టరు అడినా

● 9 వ పేజీలో

గూడూరులో మంచిభోజనం
శుభ్రంగా
కమ్మంగా
కడుపునిండా
భోంచేయాలంటే
రాండి! రామచంద్రాకేఫ్‌కు
ప్రొప్రయిటర్ — చంద్రారెడ్డి
నెల 1-కి టిక్కెట్లుబొక్కులు:-
60 టిక్కెట్లు రు 35/- లు.
30 టిక్కెట్లు రు 18/- లు.

కుష్ఠు — బొల్లి
వగైరా మేహమచ్చలు — సెగ — సవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"ఆయుర్వేదాశ్రమము"
గోపాలపురం : : తూర్పుగోదావరి.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No 154754)
మామందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తిచేస్తుంది
దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మా కేశవులు కుమారులు) నెల్లూరు.

గనోక్వీల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి.

చిత్రసమీక్ష ***

సామాన్యప్రజలను ఆకర్షించే 'పిచ్చిపుల్లయ్య'

పరిహాసాలు అడుగుల పాడవులో నీట్ గా తయారైన ప్రేక్షకులకు వినోదాన్ని కల్గిస్తున్న ఆకర్షణీయమైన చిత్రం 'పిచ్చిపుల్లయ్య'

పుల్లయ్యకు పిచ్చిలేదు, అతనికి పిచ్చి అను కున్న లోకానికే పిచ్చి అని చాటుతుంది. 'చదువు, సంధ్య, సంఘ గౌరవమూ' లేకపోయినా, 'సహృదయంతో సాటివారలకు సాయపడు' అమాయకజీవి పుల్లయ్యలాంటి జీవితాశే సార్థకాలని యీ చిత్రం పరిబోధిస్తుంది.

పుల్లయ్య కల్లకపటం తెలియని పల్లెటూరివాడు. బస్తీలోని జమీందారు యింటిలో పని వాడుగా చేరుతాడు. పట్టణంలోని కృత్రిమ వాతావరణం చూస్తే పుల్లయ్యకు ఏవగింపు, పల్లెటూరి కొత్తిబోగుల తనాన్ని జూస్తే బస్తీవారికి వింత! పుల్లయ్యమాత్రం అనతికాలంలో జమీందారు యింటివారి ప్రేమాభిమానాలను చూరగొంటాడు. చిన్నబాబు భార్యకు పుల్లయ్య అంటే ఎంతో అభిమానం. ఆ యింటిలోని పరిచారిక కాంతానికి ప్రథమ దర్శనంలోనే పుల్లయ్యపై ప్రేమ అంకురించింది. అసలు జమీందారు చనిపోగా, ఎస్టేటు పెత్తనం చూస్తున్న భూపాలరావు జమీందారు రెండవ భార్యను తన వలలో వేసుకొని, తన నిరంకుశానికి ప్రతిబంధకంగావున్న వసంతపై రంకు తనంతోని నిందు మోపాలనే కనికరంగూడాలేకుండా యిల్లువెళ్లగొడ్తారు. లోకం ఏమాడైనా నిజం తెలుసుకోకపోదని, పుల్లయ్య వసంతను తన గ్రామం తీసుకొనిపోతాడు. అచ్చట వసంత కుమారుని కనడం, ఆమె భర్త ఆమె నిర్దోషియని తెలిసి స్వీకరించడం, పుల్లయ్య ఆదర్శప్రాయాన్ని కొనియాడడం. పుల్లయ్యకు కాంతంకు వివాహం చేయడంతో కథ అంతమవుతుంది.

మన తెలుగు చిత్రాలకు తీసుకోబడుతున్న యితివృత్తాలు ఒకేవిధంగా వుంటున్నాయి. ఆడదాన్ని అవమానించడం, మెడబెట్టి గెంటడం, ఆమె సచ్చరిత్రను తర్వాత తెలుసుకోవడం, చేసినదానికి పశ్చాత్తాపపడి, ఒక్క క్షమాపణ చెప్పకొని తిరుగా స్వీకరించడం - యిది సర్వసాధారణంగా మన చిత్రాలలో చూస్తున్న దృశ్యం. 'పిచ్చిపుల్లయ్య'లో కూడా అదే ప్రత్యక్షమవుతుంది. కాని మగవాని సచ్చరిత్ర వర్తనకు, నీతికి గీటురాయిగా అది పరిశీలించరు. అందువల్లనే తెలుగు చిత్రాల ఇతివృత్తాలు ప్రేక్షకులకు రుచించడంలేదు.

'పిచ్చిపుల్లయ్య'లో అదే కథ అయినా, దాన్ని తీర్చిదిద్ది, ప్రేక్షకులకు వినోదాన్ని యిచ్చి, ఆకర్షణీయంగా రూపొందించారు. ఈ చిత్ర విజయానికి రహమాన్ కెమెరా నైపుణ్యం చాలవరకు కారణమంటే అతిశయోక్తి గాదు. తన కెమెరాతోనే, రహమాన్, పాత్రలకు, సన్నివేశాలకు జీవంపోసి, ప్రేక్షకులకు నేరుగా కథ చెప్పాడనిపించింది.

పుల్లయ్యగా శ్రీ రామారావు చాలవరకు కృతకృత్యుడయ్యాడు గాని, కొన్ని సందర్భాలలో సహజంగా లేదేమోననిపించింది. ధీయట్లో తీసుకుని లస్తీకి బయలుదేరిపోయేటప్పుడు ఆ నడక కృత్రిమంగావున్న దేమో! అట్లనే అచ్చటచ్చటా వుంటే ఆ నవ్వుకూడా!

జానకి (వసంత) పాత్రకు ప్రాముఖ్యత కనపించలేదు. అసలు ఇంటినుండి గెంటబడేసమయం వరకు ఆమెను ఒక ప్రాణంవున్న బొమ్మగా ప్రేక్షకులు భావిస్తున్నారేగాని, ప్రతిభావంతమైన నటిగా గుర్తించలేకపోతున్నారు. ఆ తర్వాత విషాదంలో వుండగా ఆమె నటనా ప్రతిభ గోచరిస్తుందనుకోండి! జానకిని ఇంకా చక్కగా వినియోగించుకొనివుంటే బాగుండేది!

కృష్ణకుమారి (కాంతం) కి కావలసినంత అవకాశం యిచ్చారుగాని, ఆ అవకాశాన్ని ఆమె వినియోగించుకోలేకపోయిందనే నా అభిప్రాయం ఆమెలోని సహజ యవ్వనసౌందర్యాన్ని చూచి ప్రేక్షకులు ముగ్ధులౌతున్నారేగాని, నటనా విశేషంవల్లగాదు. నటనలో ఆమె యింకా తీరవలసివుంది.

ముసలి రసికుడుగా రమణారెడ్డి మంచి హాస్యాన్నే చేశారు.

భూపాలరావుగా వెంకటేశ్వరరావు నటన చెప్పతగినదిగావుండినది.

ఈ చిత్రంలో ఒక విశేషం - పాటలన్నీ బ్యాక్ గ్రౌండులోవుండటమే.

సౌండు అంత విశిష్టంగాలేదు.

'పిచ్చిపుల్లయ్య' సామాన్య ప్రజలను అత్యంత ఆకర్షణీయంగావుంది, ప్రొడ్యూసర్లను ఆర్థికంగా మంచి ప్రోత్సాహమివ్వగలదు.

—— శ్రీరామమూర్తి.

ప్రకాష్ స్టూడియోముందు ఒక కృష్ణజిల్లా యువకుని ఆత్మహత్య

సినిమాలలో చేరాలని మద్రాసువచ్చి, తిరిగి తిరిగి, విసిగి వేసారి, ప్రకాష్ స్టూడియోస్ అధిపతి ప్రకాశరావుగారి దర్శనంగూడా దుర్లభంకాగా, వారి స్టూడియోముందే ఒక యువకుడు 16తేది ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తున్నది. అతనివద్దవున్న డైరీనిబట్టి అతనిపేరు వెంకటకృష్ణరావని, కృష్ణజిల్లా దివితాలూకా అంజనేయులుపేటని తేలింది. ఇతనొక్కడేగాక, ఇతనితోగూడా మరికొందరు యువకులు వచ్చారని, తెచ్చినడబ్బు అయిపోగా, దగ్గరున్న గడియారం వగైరాలుగూడా అమ్ముకున్నారని, ఎంత తిరిగినా ప్రయోజనం లేనందున నిరాశతో ఆ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని తెలుస్తున్నది. వివరాలు మరువారం. —మా. వి.

నెల్లూరుకు ఎన్. టి. రామారావు ప్రభృతుల రాక

17 తేది 'పిచ్చిపుల్లయ్య' విడుదల సందర్భంలో చావి నటులు, దర్శకులు, నిర్మాతలు నెల్లూరువచ్చి తమ చిత్ర జాతకాన్ని చూసుకొనిపోయారు. వచ్చిన వారిలో ఎన్. టి రామారావు, ఆనుర నాల్, పుండరీకాక్షయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, మ్యూజిక్ డైరెక్టరు రాజు, డైరెక్టరు తాతినేని ప్రకాశరావు, కవిఆనిసెట్టి, బ్రదర్ శివరాంప్రభృతులు వున్నారు. వీరంతా శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో విడిదిచేసి, మటినీషోస్ ప్రొవ్రయిటర్లు డిన్నరును స్వీకరించి, రాత్రికిరాత్రే మద్రాసు పోయారు.

వీరితో నటీమణులెవ్వరూ రాలేదు. —మా. వి.

పక్షిరాజావారి

ఒకతల్లిపిల్లలు

*** మల్లార్ ***

కోయంబత్తూర్ పక్షిరాజా స్టుడియోస్ వారి తయారయినచిత్రం ఇది. ఏ. యస్. ఏ స్వామి, సి. శ్రీనివాసరావుల సంయుక్త దర్శకత్వంలో ఒకతల్లిపిల్లలు రూపొందేరు. కథకుడిగా ఏ. యస్. ఎ. స్వామి ఏమీ శ్రద్ధను చూపక పోయినందున, ఆచార్య ఆత్రేయ సంభాషణలు రాణింపుకి రాలేకపోయాయి. పెరియనాయకి, కోమల, కోదండపాణి, మాధవపెద్ది సత్యం మొదలైనవాళ్ళు ప్లేబేక్ పాడేరు. ఈ తియ్యని గొంతుకల్ని - పక్షిరాజావారు పూర్తిగా వినియోగించుకోలేకపోయారు. హీరాలాల్, వెంపటి సత్యంగార్ల డేన్సులంపాటీవన్నలో కొత్తదనం ఏమీలేదు. లలిత, పద్మిని, రాగిణిలాంటి నాట్యకత్తెలున్నా - చిత్రంలో చెప్పుకోదగ్గ నృత్యాలు అమరలేదు. యస్. యం. సుబ్బయ్యనాయుడు సంగీతం - జనరంజకమయే ట్యూన్లను యివ్వలేకపోయింది. బేక్ గ్రౌండ్ మ్యూజిక్ కొన్నికొన్ని సందర్భాలలో కర్ణకఠోరంగా వినవచ్చింది.

'ఒకతల్లిపిల్లలు' చిత్రం చూస్తూన్నంతసేపూ 'దాసి' చిత్రం జ్ఞాపకం వస్తూంటుంది.

దాసిలో - ఒకతల్లి, ఆమెకిద్దరు పిల్లలు. ఒక మగపిల్లాడు, ఒక ఆడపిల్ల. కొన్ని విపరీత పరిస్థితులవల్ల ఆడపిల్లకీ, తల్లికీ ఎడబాటు వచ్చింది. ఆ ఆడపిల్ల ఒక గొప్పింట్లో పెరుగుతూంటుంది. మగపిల్లాడు తల్లిదగ్గరే చదువుకొంటూంటాడు.

ఒకతల్లిపిల్లల్లోకూడా ఇంతే. ఈ తల్లికి ఇద్దరూ ఆడపిల్లలే. పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఒకరాతను తల్లిదగ్గర, రెండవవారు కుటుంబరావు అనే గొప్పవాడింట్లోనూ పెరుగుతూ వస్తారు.

గొప్పయింట్లోవున్న దానికుర్చి పరిరక్షించుకోవాలన్న మాతృసంకల్పం - ఆకల్పని ఆచారంరీకి 'దాసీ' దాన్ని చేయిస్తాయి పరిస్థితులు. ఆ తల్లి, ఆ దారుణి తేరక చెప్పదెబ్బలు సైతం తింటుంది. ఇది దాసిలోని సన్నివేశం.

'ఒకతల్లిపిల్లలు'లో - గొప్పింటిలో పెరుగుతూన్న తన కూతుర్ని వక్రమార్గంలోంచి తప్పించి సక్రమమార్గంలో పెట్టడానికి ప్రయత్నిస్తుంది తల్లి. ఫలితంగా పాకెట్ టో కనుపుని కొట్టినట్లు కొట్టించుకుంటుంది కన్నకూతురిచేత.

చూశారా ఈ రెండు కథల సన్నివేశాలకీ ఎంత దగ్గరసంబంధం ఉందో. రెండుచిత్రాలూ మనకుచెప్పేది ఒకటే. రెండు చిత్రాల ఇతివృత్తాల ఆయువుపట్లూ ఒక్కటే. కథలు లేనట్లూ, కథకులు దొరకనట్లూ, ఎందుకీ అనుకరణ? ఏ. యస్. ఏ. స్వామి దర్శకత్వ వ్యవహారం మానుకోక, కథవ్రాయడం ఎందుకు? కథకుడు వ్రాయాల్సిన కథని అనుభవంలేని తను వ్రాసి - లక్షల్ని నాశనంచెయ్యడం ఎందుకు?

ఈ చిత్రంలో 18 పాత్రలున్నాయి. ఒక్క పాత్ర ఇందులో సరియైన పోషణని అందుకోలేక పోయాయి. హీరోపాత్ర - ఎ. వి. సి. డి. విటమిన్లు లోపించిన శిశువులాఉంది. కానీ నటించగలడ. అలాటినటుడు పోషణలేని పాత్రలో ఎలా జీవిస్తాడని ఉన్నదికాస్తా బాగానే నటించాడు.

"సమరసం" గా శ్రీరామ్ నటన తెలుగు ప్రేక్షకుడికి వెగటు గాఉంది. అసలా పాత్ర ఘోరంగాఉంది. సమరసం నీరసమైనపాత్ర.

కాంతకుమారి "స్నేహా" నిర్వహణని - మనం భరించడం కష్టం. చిత్రప్రారంభంనుండీ ఏడ్పే మహాతల్లి. ఈమెఏడుపు మనలో విషాదాన్ని, జాలిని కలిగించకపోగా ఏహ్యతని నవ్వునికూడా పుట్టిస్తుంది. ఇందువల్ల కాంతకుమారి నటన చిత్రంలో "ఎక్కువ" గా ఉందనిపిస్తుంది.

జానకి కవలలుగా లలితా పద్మినీలు బాగానే నటించారు. ఒకటి అమాయకమైన పాత్ర. రెండవది కేవలతామసమైన పాత్ర. యిలాటి పాత్రలు - మన సంఘములో ఉండవేమో!

ఈ చిత్రంకంటే - ఈ చిత్రంలోవున్న కింగ్ కాంగ్, ధారాసింగుల అంతర్జాతీయ మల్లయుద్ధము చెయ్యవలసినట్లు వున్నది. ఈ చిత్రానికి ఏ మాత్రం దబ్బువచ్చినా - కేవలం ఈమల్లయుద్ధం చూడడానికి వచ్చిన ప్రేక్షకులవల్లే!

చిత్రంలోని తెలుగుఉచ్చారణ ఘోరంగా వుంది. తమిళనటుడు శ్రీరామ్ క్షమించరానంతగా సంభాషణల్ని పలికేడు. పక్షిరాజావారు ఇకముందు "తెలుగుపటాన్ని" విడుదలచెయ్యకుండా, "అరవపటాన్నే" ఆంధ్రదేశములో విడుదలచేసినట్లయితే నాలుగుడబ్బులు ఎక్కువ వస్తాయని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

అనుకరణపు సన్నివేశాలు, నాణ్యసత్యం మన సత్యం కలిగిన పాత్రలు ఉన్న యిలాటి చిత్రాల్ని - పక్షిరాజాస్టుడియోవారు ఇకపైన నిర్మించాలో అక్కరలేదు. ఉంచావుంది.

—మల్లార్.

పెళ్ళికట్నం రూ 20 లు

చేదూరు కరణం శ్రీ ప్రాత దశరథరామమూర్తి సోదరుడు లావణ్యరామమూర్తిగారికి 6 తేదీ జరిగిన వివాహసందర్భంలో రూ 10 లు,

చాగణం, శ్రీ బద్దెవోలు ఓబులురెడ్డిగారి అన్నకుమారుడు శ్రీ రమణారెడ్డికి 22 తేదీ జరిగిన వివాహ సందర్భంలో రూ 10 లు.

జమీన్‌రైతుకు విరాళమిచ్చి సాయపడినందుకు కృతజ్ఞులము.

వధూవరులకు భగవంతుడు శుభాశీర్వాదములొసగుగాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటరు.

జమీన్‌రైతు

24—7—1953 :: శుక్రవారం
శ్రీ విజయ, ఆషాఢ శుద్ధత్రయోదశి

రాజాజీ విడ్డూరం

సరిహద్దులనిర్ణయసంఘ ప్రస్తావనలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి, ఆంధ్ర రాష్ట్రం భాషాసూత్రంమీద నిర్మాణంగావడం లేదని ఒక అపూర్వ సిద్ధాంతాన్ని వెలువరించారు. విడ్డూరంగా మాట్లాడడమే రాజాజీ ప్రత్యేకతైతే పై ప్రకటనకు ఎవ్వరూ ఆశ్చర్యపడనవసరంలేదుగాని, బాధ్యతగల ముఖ్యమంత్రిగా ఆయన యదార్థానికి సుదూరంగా ప్రయాణంచేయడం మాత్రం ఉచితంగాలేదు.

ఆంధ్రరాష్ట్ర ఆందోళనే భాషాసిద్ధాంతంమీద ప్రారంభమయింది. భాషా ప్రాతిపదికగా రాష్ట్రం లేనిఎడల ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వుండవలసిన సన్నిహిత సంబంధం వుండదని, ప్రజాస్వామ్య సిద్ధాంతం నెరవేరదని, భాష విజ్ఞాన సాంస్కృతిక వికాసాలకు అవకాశముండదనేదే భాషారాష్ట్రవాదనకు మూలసూత్రం. దాన్ని అనుసరించే కాంగ్రెసు సంఘాలు భాషనుబట్టి ఏర్పడ్డాయి. భాషారాష్ట్ర సిద్ధాంతాన్ని కాంగ్రెస్ ఏనాడో ఆమోదించింది. 1937 లో రాజాజీ మద్రాసు ప్రధానిగావుండగా ఆంధ్రరాష్ట్ర తీర్మానం జరిగిన వుద్దేశ్యమదే. ఇంతెందుకు, మొన్న ప్రధాని నెహ్రూ ప్రకటనలోగూడా వివాదంలేని తెలుగుమాట్లాడే ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలని స్పష్టంచేశాడు. ఆంధ్ర రాష్ట్ర పరిపాలన మంచిచెడ్డలపైనే తక్కిన భాషారాష్ట్రాల నిర్మాణమనిగూడా ప్రకటించారు. అలాంటప్పుడు రాజాజీ ఆంధ్ర రాష్ట్రం భాషా ప్రాతిపదికపై నిర్మాణం కావడం లేదనడంలో ఎంత సబబువుందో గమనించండి.

భాషా ప్రాతిపదికపై అన్నిరాష్ట్రాలను ఒక్కసారి పునర్విభజన చేయలేకపోవచ్చు. సిక్కులం సమస్య ప్రమాదంగా పరిణమించవచ్చు. కాని ఆశయాన్ని మాత్రం ఎవ్వరు కాదనగలరు?

విశాలాంధ్ర తక్షణం ఏర్పడాలని ఎవ్వరూ కోరడంలేదు. కాని విశాలాంధ్ర ఏర్పడుటకు తగిన సమయం వచ్చినపుడు అందులో చేరవలసిన ప్రాంతాల విషయంలో మొదటినుంచి ఒక స్పష్టమైన వైఖరిని అవలంబించడం అవసరంగదా? విశాలాంధ్రలో చేరవలసింది ఒక్క హైదరాబాద్‌లోని తెలుగుజిల్లాలేగాదు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తమిళనాడు, మైసూరు రాష్ట్రాలలోని తెలుగు భూభాగాలుగూడా యిందులోకి రావలసివుంటుంది. అందుచే యీ అభిప్రాయానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీతరపున శ్రీ టి. యన్. వెంకటసుబ్బారెడ్డిగారు సవరణ ప్రతిపాదించడం జరిగింది. ఒక్క ఓటు తేడాతో నైనాసరే అది ఆమోదింపబడడం ముదావహం.

వీటన్నిటి ప్రసక్తి తీసుకరావడంవల్ల కేంద్ర ప్రభుత్వ అసంతృప్తికి గురికావలసి వస్తుందని భాషారాష్ట్ర సిద్ధాంతంగిట్టని రాజాజీ భావించవచ్చు. కాని వారి హక్కులను కాపాడుకొనుటలో ఆంధ్రులు ఒకరి ఆగ్రహానుగ్రహాలనుబట్టి వెనుదీయరు. భాషాసిద్ధాంతం ఆటవిక భావంగా తోచిన నాగరికవ్యక్తి రాజాజీ వుద్దేశానుసారం మనం నడుచుకోలేముగదా!

★ పర్యాలోకనం ★

(ఆఖరుపేజీకర)

కార్యమంత సులభమైందిగాదు. ప్రస్తుత పన్నువిధానాన్ని సంస్కరించుట ఆవశ్యకమనే విషయంలో ఎవ్వరికీ అభిప్రాయభేదాలులేవు. ఏ దేశముయొక్క పన్నుల విధానమైనా దేశీయార్థికాభివృద్ధికి జాతీయాదాయాన్ని పెంపొందించుటకు, వస్తూత్పత్తిని అధికంచేయుటకు సహాయకారిగావుండాలి. ఈ దృష్టితోనే విచారణ ప్రారంభం కావలసివుంది.

నేడు దేశంలోని పన్నుల విధానం ఏమంత సమానంగాలేదు. విదేశీపాలకులు అవలంభించిన నియంతృత్వ ధోరణి పన్నుల విధానంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. ప్రత్యక్ష పన్నులు చాలాపరిమితంగావుండి భాగ్యవంతులు పన్నుల భారంనుండి తప్పించుకున్నారు. పరోక్ష పన్నులు తలకుమించియుండి, ప్రజలు భరింపలేని స్థితిలోవున్నారు. ఆదాయపు పన్ను విషయంలో యింతవరకు ఒక ఖచ్చితమైన విధానమంటూలేదు. ఇది సవరింపబడాలి. పరిశ్రమలకు యిస్తున్న మినహాయింపు సౌకర్యాలు అన్ని పరిశ్రమలకు సమంగా లభించుటలేదు. అన్ని పరిశ్రమలలోను సరియైన విచారణ జరిపి పన్నుల విధింపులో విచక్షణను [illegible] సమదృష్టి ప్రకటింపబడాలి. ఉత్పత్తి పన్నును మరలా పునరుద్ధరించే అవసరాన్నిగూడ పరిశీలించాలి. ఆదాయపుపన్నుతోబాటు మరణపుంకాల పన్ను విధింపబడేవుండడం ముదావహం. భూమిశిస్తు విధానాన్నికూడా పరిశీలించాలి. వ్యవసాయదారుపు పన్ను ప్రవేశపెట్టడంకూర్పు ఆలోచించవలెను. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై సమగ్ర విచారణజరిపి, వ్యవసాయదారుల అవసరములను దృష్టిలో నుంచుకొని పన్నుల విధానాన్ని ప్రవేశపెట్టవలసియుంది. వీలైనంతవరకు పరోక్ష పన్నులను తగ్గించి ప్రత్యక్ష పన్నులనే విధించునట్లు విచారణసంఘంచూడాల.

విచారణసంఘంలో వున్న అతగుడుకూడ పేరెన్నికగన్న ఆర్థిక శాస్త్రవేత్తలు. అధ్యక్షుడు జాన్ మత్తాయిగారుకూడా ఆర్థికశాస్త్ర పారంగతుడు; పరిపాలనాదక్షుడు. వీరి సంఘానికి ప్రజాసహకారంలభించి వారి సిఫారసులు దేశాభ్యుదయమునకు దోహదమిస్తాయని ఆసించుదాం.

* * *

కలకత్తాలో బ్రిటిష్ ట్రాంవే కంపెనీ యజమానులు రెండవతరగతి ప్రయాణీకుల చార్జీలను హెచ్చించారు. ఈ హెచ్చింపును ఉపసంహరింపుమనికలకిందిగా కలకత్తా ప్రజలు ఆందోళన సాగించారు. కాని ఈ ఆందోళనలో కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టులు (బహుశా మిగతా జ్ఞాపకముండకపోవ 10 వామపక్షపార్టీలవారుపైగా) పాల్గొనుటలో పరిస్థితి విషమించింది. లాఠీ చార్జీలు, బాష్పవాయు ప్రయోగాలు, తుపాకి కాల్పులవరకు పరిస్థితులు దారితీశాయి. కొందరు మరణించడం, 4000 మంది అరెస్టు గావించబడడం జరిగిపోయింది. కలకత్తా ప్రజల ఆందోళన భారతప్రజల అందరిదృష్టిని ఆకర్షించింది. పదకు ప్రభుత్వ ప్రమేయంతో ట్రాంచార్జీ పెంపు వృత్తసమావు వుపసంహరించుకొని తగాదాను ఒక ట్రిబ్యునల్ చే విచారణ జరిపింపబడుటకు అంగీకరించుటలో పరిస్థితి కుదుటపడింది. అతిముఖ్యమైనగాని చిన్న చిన్న సమస్యలపైకూడా కలకత్తాలో తుపాను బయలుదేరడం, ప్రజాజీవితం స్తంభింపబడడం, ప్రభుత్వానికి చిక్కులేర్పడడం, ప్రతిష్ఠతప్పక వచ్చి కాల్పులకు దారితీయడం కలకత్తావారికి అలవాటైపోయినట్లుంది. అట్లని ట్రాంచార్జీలను పెంపడం సమర్థించలేము. ఇలాంటి విషయాల్లో రాష్ట్రప్రభుత్వాలు కొంచెం వివేకం కనపరచి సమయానుకూలంగా వ్యవహరిస్తే ఇలాంటి దురదృష్ట సంఘటనలకు తావుండదు కదా!

* * *

ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని మన్నించి ఆంధ్ర అసెంబ్లీకి 196 నియోజకవర్గ స్థానాలుండాలని డిలిమిటేషన్ కమిటీ నిర్ణయించినందుకు వారినభినందిస్తున్నాం. ఆంధ్ర రాష్ట్రమునకు పార్లమెంటులో 28 స్థానములున్నవి. ఈ ప్రాతినిధ్యానికి ఏడురెట్లు ఆంధ్ర అసెంబ్లీ స్థానాలుండాలని వివిధపార్టీలు కోరినవి. అందరూ ఒకే అభిప్రాయమును ప్రకటించుటవల్ల మారు సాధ్యమైనది. ఆ కమిటీ ప్రాంతీయ సభ్యుడైన శ్రీ కె. రఘురామయ్యగారుకూడా సవరణ ప్రతిపాదించి కమిటీ సభ్యులకు నచ్చచెప్పి ఆంధ్రకు 196 స్థానాలు లభించడానికి అనన్యమైన కృషి చేసారు. ఈ విషయంలో రఘురామయ్యగారిని అభినందించాల్సి యున్నది.

ఈ సందర్భంలో ఆంధ్రరాజకీయ నాయకులు ముఖ్యంగా నేర్చుకోవలసిన గుణపాఠమెంతైనా వుంది. అన్నిపార్టీలవారు సమిష్టిగాలేకపోయినా, విడివిడిగా అయినా ఒకే అభిప్రాయాన్ని వెల్లడించినందువల్ల వుండగల ప్రయోజనం కానవచ్చింది. నియోజకవర్గాల విషయంలో వలెనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్రనిర్మాణానికి సంబంధించిన ప్రధాన విషయాల్లో ఒకేరీతి వ్యవహరిస్తే సత్ఫలితాలను పొందగలం.

సైదాపురం వీధులకు విద్యుత్కాంతి

పల్లెటూరుకు విద్యుత్ సౌకర్యము కల్గించడం యిదే ప్రథమం

నెల్లూరుజిల్లాలో ఒక మైనర్ పంచాయితీ వీధులలో విద్యుద్దీప సౌకర్యం కల్గించినగౌరవం సైదాపురానికి, దాని అధ్యక్షుడు శ్రీ జి. సుబ్బారెడ్డిగారికి దక్కింది.

ఈ ప్రారంభోత్సవం జిల్లాబోర్డు ఛేర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిచే 21 తేదీ గావించబడింది.

శ్రీ ఏ. శ్రీనివాసరావు ఎం. ఏ. గారు ఏ. సి. సుబ్బారెడ్డిగారికి స్వాగతం చెప్పుతూ, అధ్యక్షుల కార్యాన్ని సాధించిన సైదాపురం పంచాయితీని అభినందించిరి.

వీధులలో ఏర్పాటుచేసిన ప్రస్పెంచు లైట్లను మీటనొక్కిన పిమ్మట, ఏ. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ విద్యుద్దీప సౌకర్యానికితోడు, కావులద్ద యింజన్లుపెట్టి గ్రామస్తులకు మంచి నీటి సౌకర్యం కల్గించాలని సూచించారు.

తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి జి. రాజగోపాల్ గారు గ్రామానికి యీ సౌకర్యం కల్గించిన పంచాయితీ అధ్యక్షునికి, సహకరించిన డివిజనల్ యింజనీరుకు కృతజ్ఞతలు తెల్పారు.

—మా. వి.

'ధనార్జనకేగాదు, దాతృత్వానికీ అదృష్టం కావాలె'

పిల్లలవార్డు ప్రారంభోత్సవంలో శ్రీ గోపాలరెడ్డిగారి ఉద్ఘాటన

బిడ్డలకును మంచి బిల్డింగు నిర్మించె
రెడ్డివరుడు కృష్ణరెడ్డి ప్రీతి
దొడ్డవాడు మనకు దొరికెరా దాక్టరు
విశ్వదాభిరామ: వినర రామ:

తివరండ్రి శ్రీ నారాయణరెడ్డిగారి స్మృతిచిహ్నంగా శ్రీ సన్నపురెడ్డి కృష్ణారెడ్డిగారిచే నెల్లూరు పెద్దాసుపత్రిలో నిర్మించబడ్డ పిల్లల వార్డును 21 తేదీ కలెక్టరు శ్రీ పామమూరు సాంబమూర్తిగారిచే ప్రారంభోత్సవం గావించబడింది.

అధ్యక్షత వహించిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కృష్ణారెడ్డిగారి వదాన్యతను కొనియాడుతూ, సంపాదనకేగాక దానధర్మాలు చేయుటకు అదృష్టం కావాలనిరి. ప్రజాహిత కార్యాలలో శ్రద్ధవహించ మాపుతున్న ఉత్సాహాన్ని ప్రశంసించిరి. 7900 చ. మైళ్ళ వైశాల్యంగల నెల్లూరుజిల్లాకు 120 పడకలుగల హాస్పిటల్ చాలదని, కాని 224 మంది చికిత్స పొందుచున్నట్లు తెలుస్తున్నదని, పీరందరికి 12 మంది నర్సులు మాత్రం వుండి కష్టపడి పనిచేస్తున్నారని, జెనివా సమావేశ సూచన ప్రకారం 8 పడకలకొక నర్సు వుండాలని అంటూ, డి. యం. ఓ. నంబియార్ గారి సేవను, శ్రద్ధను అభినందించిరి.

ప్రారంభోత్సవం జరిపిన కలెక్టరు సాంబమూర్తిగారు భాగ్యవంతులు కృష్ణారెడ్డిగారిని ఆదర్శంగా తీసుకోవాలని వుద్బోధించిరి.

డి. యం. ఓ. నంబియార్ గారు మున్సిపల్ హాస్పిటల్ 'సి' క్లాసుగావుండదని, రోగుల ప్రవాహం మాత్రం ఎక్కువగావుందని, కృష్ణారెడ్డిగారివంటి దాతలు ముందుకువచ్చి భవనాలు నిర్మిస్తే, 200 పడకలుగల 'బి' తరగతి హాస్పిటలుగా మార్చుకోవచ్చునని తెలిపిరి.

కృష్ణారెడ్డిగారే పిల్లలవార్డుపై అంతస్తు నిర్మించి యిచ్చుటకుగూడ వాగ్దానం చేసారని గోపాలరెడ్డిగారు ప్రకటించారు.

పిల్లల వార్డుకు రోటరీ సంఘమువారు గిఫ్టు సర్వీస్ ద్వారా 10 పడకలు, స్టాళ్ళు బహూకరించిరి.

శ్రీమతి సుబ్బులక్ష్మిగారి గానం, కృష్ణారెడ్డిగారి 'టీ' ఆతిథ్యం తియ్యగావుండినవి.

నెల్లూరులో కలరా

నెల్లూరు టౌనులో కలరా వ్యాపించింది. 22 తేదీతో అంతమైన వారంలో 37 మందికి తగులగా 8 మంది మరణించారు. జిల్లాలో కూడా అప్పుడప్పుడు వున్నట్లు తెలుస్తున్నది.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

బొబ్బిలి

20 రాత్రి ఉత్తరాదివారిచే పురమందిరాన ప్రదర్శింపబడిన కింటాన్సిట్ట నాటకం ఎట్లా వుంది: దయ్యా!

దబ్బిప్పవి పేల్చితుంటే,
దప్పెదను: కంచరాట్లు దారుతో, పూర్తిం
దబ్బుగొని, యాడు నటులతో,
బొబ్బిలి రుచిగొలిపె, సింహపురిపౌరులకు

ఆంధ్రసభ

ఇటీవ లలితకళాభిజ్ఞులు ఆంధ్రసభవారు ఈ దఫా ఏం నాటకం ప్రదర్శిస్తారట?

సరసకవి రచించె శాకుంతలంబును
ఆంధ్రసభయె మొదట ఆడునంట
ఆంధ్రరాష్ట్రపు శుభ యవతరణంబున
విశ్వదాభివేమ: వినర రామ:

సైదాపురపు దీపాలు

జిల్లాపంచాయతీల్లోకెల్ల ప్రథమప్రయత్నంగా కూడూరు నల్లపురెడ్డి ధవళచంద్ర కీర్తిచంద్రికలతో శోభాయమానమైన, గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడుగారి దాతృత్వ ఉన్నతవిద్యా కళావిలసితమైన సైదాపురపు వీథివీథులలో ఎలక్ట్రిక్ దీపాలు నే 21 వ సాయంత్రం వెలిగించారటగా? ఔను!

ఏ. సి. రెడ్డిగారు వెలిగించె దీపాలు
సైదపురపు వీధివాడలందు
పల్లెపంచాయితీ ప్రథమ యత్నంబుగా
విశ్వదాభివేమ: వినర రామ:

అధికారవర్గం

నెల్లూరు జిల్లామేజిస్ట్రేటుగా వుండిన శ్రీ బి. టి. యం. రాఘవాచార్యులుగారు విశాఖజిల్లా జడ్జీగా ట్రాన్స్ఫర్ అయిరి. వారిస్థానంలో చెంగల్పట్టులో ప్రిన్సిపల్ సబ్ జడ్జీగానుండిన శ్రీ పెర్వస్టు సుందరంగారు నియమించబడిరి.

సెషన్సుకేసులు అనేకం త్రోసివేసి పేరున్నవలను చూరగొన్న సెషన్సుజడ్జి శ్రీ ఎ. యస్. టి. యస్. లక్ష్మీజాగారు 4 మాసాల సెలవుమీద పోతున్నారు. వీరికి బదులు గుంటూరులో అడిషనల్ సెషన్సుజడ్జిగావున్న శ్రీ బి. సి. హెచ్. నారాయణమూర్తిగారు నియమింపబడిరి వీరు ఆగష్టు 1 తేది చార్జి తీసుకొనగలరు.

• • •

జిల్లారిజిస్ట్రారుగా శ్రీ కోటా రాఘవరావు గారు 21 తేది చార్జి తీసుకున్నారు. వీరికి నెల్లూరు రంగనాయకులపేటలో స్వంతయిల్లు కూడవుంది గనుక పూర్వం నెల్లూరుతో సంబంధమున్న కుటుంబీకులే!

కుదువనగలవారి అరెస్టు

నెల్లూరు పవాపేటలో లైసెన్సులేకుండా కుదువనగలు పుంచుకొన్నందుకు పవాపేట సబ్ యిన్స్పెక్టరు యం. ఎ. షరీఫ్గారు కుదువ నగలతోటి (1) పెనుబోలు రుక్మిణమ్మ (2) వెంగళ్లపల్లి సరోజనమ్మ (3) పేటేటి రామయ్య (4) ఆకుల లక్ష్మీకాంతమ్మ (5) భువనకుంట రామయ్యగారలను 22 తేది అరెస్టుచేసిరి.

పెదవీక్కి ఒకదఫా వీరివద్ద నగలు కుదువపెడితే యిక దక్కవట. వీరిని రు 1.కి ఒక అణా మొదలు రెండణాలవరకు వడ్డీయేర్పాటుట. అబ్బా!

ఈ సబ్ యిన్స్పెక్టరు షరీఫ్గారు చురుకుగా పనిచేస్తున్నందుకు అభినందిస్తున్నాము. పోలీసులు యింతమాత్రం చురుకుదనం లేకుంటే ఎట్లానయ్యా!

లాకప్లో చావు

కావలిపల్లెదొంగ పఠ్యాలేటి రంగయ్య యిన్నూరు పోలీసుస్టేషన్లో లాకప్లో మరణించినదాన్ని గూర్చి కావలిసబ్మేజిస్ట్రేటు విచారణ చేసింది.

శవపరీక్షచేసిన చిన్నడాక్టరు ఒంటిమీద దెబ్బలులేవని చెప్పాడు. ఆత్మహత్య చేసుకున్నాడనే నిర్ధరణ తేల్చారు. 4 తేదినుండి కస్టడీలో వుండినాడనీ, 13 తేది అరెస్టు చేశారనీ, 14 తేది ఆత్మహత్య చేసుకున్నాడనీ పోలీసుకథనం. మరి! చోరీసొత్తులు 4 తేది దొరికితే 13 తేది వరకు ఎందుకు అరెస్టు చేయలేదు?

మొత్తంమీద సబ్ యిన్స్పెక్టరును అందరు మందలించడం గమనించదగినది.

జిల్లాకాంగ్రెస్ కార్యవర్గం

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ సమావేశము 31 తేది సాయంత్రం 5 గంటలకు నెల్లూరులో జరుగును.

సంస్కృత కళాశాల

ప్రభుత్వ నూతనవృత్తివిధానం ననుసరించి షష్ఠఫారము నుండి సంస్కృతముతోబాటు యింగ్లీషు, సోషల్ స్టడీసు, మున్నగు విషయాలు కూడ ప్రవేశపెట్టబడినవి. ఎంట్రెన్సు వరకు 6 సం. ల కోర్సు. ఎంట్రెన్సు పరీక్ష అయినవారు కాలేజీలలో యింటర్లో చేరవచ్చు. విశేషించి సౌకర్యాలుమాత్రం వుండవు. ప్రవేశ రుసుము రు 5/- లు తప్ప జీతాలు భత్యాలు లేవు. విద్యార్థులను త్వరపడమని అధికారులు కోరుచున్నారు.

పట్నం వీరాస్వామి

వాకీల పరిష్కార సమావేశము 26-7-53 తేది ఉ: 9 గం. కు కోఆపరేటివ్ భవనమున జరుగునని గమనించవలెను.

కొల్లి కామాక్షమ్మ నిర్యాణం

కొల్లి సుబ్బారెడ్డిగారి భార్య, పల్లిపాడు డాక్టర్ల తల్లి కొల్లి కామాక్షమ్మగారు 21 తేది మరణించినదని తెలుపుటకు చింతిలుచున్నాము. ఈమె మునిసిపల్ సభ్యురాలుగను, యింకా అనేక ప్రజాహిత కార్యాలలో సేవచేసిన విదుషీమణి. వీరి కుటుంబానికి మా సానుభూతి.

14 సం॥ కుర్రాడికి బ్రాందీ లైసెన్సు

తనయింట్లో అనేక బ్రాందీసీసాలు పట్టుబడిన యం. నారాయణగారి కొమారుడు సుబ్రహ్మణ్యంగారి ట్రంకురోడ్డు షాపులో నెంబరు 24 బ్రాందీ ఖాళీ సీసాలు పట్టుబడి కేసు పెట్టబడియుండెను. ఆ సీసాలను పోలీసువారు, మనం మామూలుగా బ్రాందీ తాగుతే కొట్టినవి. వాటిని శాస్త్ర పరిశోధనకు పంపగా అవి పత్రసీల్లోంది అని సర్టిఫికేటు యిచ్చారు.

నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు యీ నెల 16 తేది తానిచ్చిన తీర్పులో, సుబ్రహ్మణ్యం అనే 14 సం. కుర్రవాడికి బ్రాంది లైసెన్సుకు డిప్టీ కమీషనరు రెకమెండేషను ఎట్లా చేశాడని? జిల్లా కలెక్టరు ఎట్లా లైసెన్సు యిచ్చారండి? అని జడ్జిమెంటులో ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. (కొగప్ప కాయాంలో జరిగిన అనంతకోటి లీలల్లో యిదొకటని సభలో శేషం)

ప్రభుత్వరుణం

నెల్లూరుజిల్లాలో 22 తేది వరకు 14 లక్షల 86 వేలా, 2 వందల రూపాయలుమాత్రం వసూలైంది. మునుపోటా 26 లక్షలు.

ఈ మందకొడికి రెండు కారణాలు. పత్రికలలో ప్రభుత్వరుణం అనుకొన్నదానికంటె యెక్కువగా వసూలైందని ప్రకటించడం, జిల్లాలో పొత్తుగా వర్షాలులేక క్షామబాధ భయాలతో ప్రజలు నిరాశాపరులు కావడం కారణం.

రుణం తమిళనాడులోటా వసూలైందనీ, ఆంధ్రదేశపుఖండం యింకా పూర్తికాలేదని అర్థం. ఈ భేదం తెలియకేయేమో రాబోయే రాష్ట్రంలోపేర్లు వ్యవహరించవున్నది! కలెక్టరు, అధికారులు శ్రద్ధగా పని చేస్తున్నారు.

జగదేవిపేట కొట్లాట

16 తేది రాత్రి యువకులు కొట్టిన విషయం విచారించాము. ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనేదానికంటే యిరుపక్షాలు వైషమ్యాలు పెంచుకోకుండా రాజీపడడం ధర్మం. పరాయి పెద్దమనుష్యులు సిఫార్సులకోసం కోటాలు పడేదానికంటే రాజీపరిష్కారానికి పూనుకోవడం బాగుంటుంది.

ఫుట్బాల్ పోటీలు

ఆరురోజులనుంచి నెల్లూరు వి. ఆర్. కాలేజి మైదానంలో గాంధి మెమోరియల్ ఫుట్ బాల్ పోటీలు జరుగుచున్నవి. వివరాలు:-

ఆకోని యంగ్ మెన్స్ అసోసియేషన్వారు చిట్టిగుంట దామోదర పెరన్సుపై ఒకగోలు తేడాతో గెలిచారు. వరంగల్ అజాంషాహి మిల్సు క్లబ్ ఒంగోలు జట్టును 3-1 గోలులతో ఓడించినది. రతన్ సింగ్ మెమోరియల్ జట్టు నరసరావుపేట జట్టును 7-3 గోలులతో ఓడించిరి. పెరంబూరు రిక్రియేషన్ క్లబ్బు జట్టు, కర్నూలు మర్చంట్సు క్లబ్ జట్టును 2-0 గోలులతో ఓడించింది. అజాంషాహిమిల్సుజట్టు, రేనిగుంట పెరన్సుజట్టును 3-0 గోలులతో ఓడించారు. పెరంబూరు రిక్రియేషన్ క్లబ్బు జట్టు, రాజశేఖరరెడ్డి మెమోరియల్ 'బి' జట్టును 4-1 గోలులతో ఓడించారు.

రోజూ ఈ ఫుట్ బాల్ పోటీలకు 5,6 వందల రూపాయలదాకా వసూలు అవుతున్నాయట.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1.కి	380-0-0
జి. బి. 24	,,	385-0-0
ఈశ్వర్లు - కేసర్లు	,,	320-0-0
రాగులు	,,	420-0-0
జొన్నలు	,,	500-0-0
బియ్యం 70 శేర్ల బస్తా		48-0-0
దుడ్డుబియ్యం 70 శేర్ల బస్తా		40-0-0
మిర్చి	వీశ 1.కి	3-8-0
చింతపండు	వీశ 1-కి	1-4-0
శేరుశనగనూనె	వీశ 1-కి	3-2-0

● కొరవ 8 పేజీలో

పదమూడు చోరీలుచేసిన గజదొంగలముఠా అరెస్టు

క్రైంబ్రాంచి పోలీస్ శ్రద్ధ

నెల్లూరు సర్కిల్ యిన్స్పెక్టరు మాధవరావు, క్రైంబ్రాంచి సబ్ యిన్స్పెక్టర్లు తిరుపతిరావు, రామచంద్రరావుగార్లు ఒక సంవత్సరంగా నెల్లూరులో పోయిన అనేక చోరీలకు సంబంధించిన గజదొంగలను, సొత్తులనుకూడా పట్టుబరచుకున్నారు.

మునగాల రామానుజం అనే అతను 8 తేది రాత్రి బంధువుల నరసింహమూర్తిగారి వారి పెద్దులో ప్రవేశించివుండగా ఖాదర్ అనేతను చూచి తరిమి పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. ఆ రామానుజం యిచ్చిన సమాచారాన్ని బట్టి గత ఒక సంవత్సరంగా నెల్లూరులో జరిగిన దాదాపు 13 చోరీలు యితని ఆధ్వర్యాన జరిగినవని, యితనితోకూడా మరికొందరుకూడా వున్నారని తేలింది. చోరీసొత్తులుకూడా అతనిచ్చిన సమాచారాన్నిబట్టే పోలీసు స్వాధీనపరచుకుంది. రామానుజంతోపాటు శేషాల లక్ష్మయ్య (తిమ్మసముద్రం), షేక్ అహమ్మద్ (నెల్లూరు గిడ్డంగివీధి) పి యం. శ్రీనివాసాచారి వరఫ్ అబ్దుల్ రహమాన్ (కూడూరు). పి. రాధాకృష్ణశర్మ (మూలపేట) లనుకూడా అరెస్టుచేసి చార్జిషీటు పెట్టినట్టు తెలుస్తున్నది.

ఈ దొంగలముఠా నెల్లూరు టవునులో డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డి, ఇన్కంటాక్సు ఆఫీసు గుమాస్తా కొండరాజు, అడ్వొకేటు వీరాస్వామినాయుడు (పొగతోట), గవర్నమెంటు వుద్యోగులస్టోర్సు, పాతపోస్టాఫీసు రోడ్డులోని అల్లంపాటి రమణారెడ్డిలవు, డాక్టర్ రామదాస్, కూడూరులో రైల్వే సిగ్నలర్ జనార్ధననాయుడు యిల్లు వగైరా అనేకచోట్ల చోరీలు చేశారు. గడియారాలు, సైకిళ్లు, రేడియోలు, బంగారునగలు, విలువైన గుడ్డలు వీరు చేసిన దొంగతనాలలో వున్నాయి. నగలు, కొన్ని గుడ్డలు తప్ప తక్కిన సొత్తంతా దొరికి, స్వంతదార్లచే గుర్తింపబడ్డాయికూడా. ఈ దొంగసొత్తులు టవునులోనే గాక పాటిపాళెం, పాతరాజుపాళెం, కొడవలూరు, వడ్డిపాళెం, కడప, తిమ్మసముద్రం వగైరాచోట్ల వుండినవి.

ఇంకా ఒక గ్రామఫోను, రేడియో, కొన్ని గుడ్డలు గుర్తింపబడవలసి వున్నవట.

ఈ అయిదుమందిలో రాధాకృష్ణశర్మతప్ప, తక్కిన నల్గురూ యిదివరలో జైలుముఖం చూచినవారేనట. —మా. వి.

నెల్లూరు ట్రంకురోడ్డులో అంగడికొట్లు అమ్మబడును

* * * *

వార్డు నె 14 రు, డోర్ నె 309, 310 ర్లు (లోకనాథం & సన్సు మందులషాపు ఎదుట) శ్రీ రమణ నేతిమిఠాయి అంగడివుండే కొట్లు అమ్మబడును.

వివరాలకు : జి. శేషారెడ్డి,
జమీన్రైతు — నెల్లూరు.

కాఫీరోస్టర్, గ్రైండర్ అమ్మకం

A. C. కరంటు ఎలక్ట్రిక్ కాఫీరోస్టర్. గ్రైండరు అమ్మకమునకు సిద్ధముగా వున్నది. రోస్టరుమాత్రం కావలెనన్నా యివ్వబడును.

వివరములకు :
మెంటా సంజీవయ్య,
కోవూరు — నెల్లూరుజిల్లా.

పల్లెటూళ్లు

నరుకూరు కల్లుగీతగాండ్ర అరెస్టు — అలగానిపాడు పంచాయితీ మెంబర్ల సభ్యత్వం రద్దు — అక్కసముద్రం వన మహోత్సవం — వినుకొండతాలూకా పంచాయితీయూనియన్ — పలుకూరు పిర్యాదు—మెట్టు ప్రాణంలేనిచీటి

★ ★ ★

కల్లుగీత పట్టుదల

ఇందుకూరుపేట సబ్ ఇన్స్పెక్టరు శ్రీ పాల్, మరొక సబ్ ఇన్స్పెక్టరు, కొందరు కానిస్టేబుళ్ల సహాయంతో, 23 తేదీ తెల్లవఝామున పఱుకూరు చింతోపు మధ్యవున్న తోటలపై దాడిచేసి దొంగతనంగా కల్లుగీస్తున్న వారిని పట్టుకున్నారు. 48 కల్లుగీసే కుండలు పగులగొట్టారు! ఇందుకూరుపేటలో వుండే కానిస్టేబుళ్లు చాలక, యీ దాడికి నెల్లూరు రూరల్ స్టేషన్ సహాయాన్ని కూడాపొందారు!

ఇందుకూరుపేట యస్. ఐ. గా పాల్ చాల చురుకుగా వ్యవహరిస్తున్నందుకు వారి నభినందిస్తున్నాము.

* * *

అలగానిపాడు పంచాయితీ మెంబర్ల సభ్యత్వంరద్దు

అలగానిపాడు పంచాయితీ యిటీవల ఇంటి పన్నుల విధానాన్ని పరిశీలించింది. అందుకే పంచాయితీ మెంబర్లకుకూడా డిమాండు నోటీసులు పోయాయని, కాని చేర్పూరు వెంకయ్య, కుంకర వెంకయ్యగారలు మూడు మాసాలవరకు పన్ను చెల్లించలేదని, అందువల్ల పంచాయితీచట్టం 17 (బి) సెక్షన్ననుసరించి వారిద్దరు సభ్యత్వాలు కోల్పోయారని ఒక వార్త.

పంచాయితీలలో పార్టీలున్నపుడు, ఒకరి కిష్టంలేని మరొకరు వుండడం, అవకాశం దొరికితే అవకాశం చేయజూడడం పల్లెలలో సహజంగా జరుగుతుంటుంది. కాని ఎన్నికైనపోయిన తర్వాత, ఆ విభేదాలనుమరచి సమైక్యంగా గ్రామ పురోభివృద్ధికి పాటుబడడం విజ్ఞుల లక్షణం. కానిపంచాయితీకి ఎన్నికైనవారు యీసూత్రాన్ని పాటించలేకున్నారు.

వీరిద్దరి సభ్యత్వాన్ని న్యాయంగా పునరుద్ధరించమని ప్రెసిడెంటుగారు కోరుతూ, ప్రెసిడెంటు ఆయపార్టీ వాడుకాదనే దృష్టితో వీరిద్దరి ఆయనపట్ల కలంకితేకపోవడము మాత్రం తీవ్రంగా విరోధిస్తున్నాము.

శ్రీ దర్ రామచంద్రారెడ్డి! మాననీయులు నీకెందుకయ్యా యీ మురికాత్వాలనీ నిష్పక్షపాతంగా వ్యవహరించి అందరి అభిమానాన్ని పొందరాదా? — మా. వి.

* * *

కావలి లారీ ప్రమాదం!

అకస్మాత్తుగా రోడ్డుమధ్యగా కుర్రాడొకడు అడ్డవచ్చిన రక్షించబోయి, యం. డి. ఆర్. 876 లారీ తాలూకాఫీసు ఎదురుగా గుంటకూ ఢీకొని తలక్రిందైంది. డ్రైవరు దాదాపు సింగుకు తలమీద బలమైనగాయం తగిలింది. అడ్డవారిని రక్షించబోయి తాను చెడ్డాడిన్నా రెటరుమీద పోలీసు కేసుపెట్టడం న్యాయంగా లేదు. రెండు ప్రాణాలను రక్షించిన ఆ డ్రైవరును అభినందించవలసి వుంటుంది.

—మద్దూరు చిన్నారెడ్డి

* * *

అక్కసముద్రంలో వనమహోత్సవం

వెంకటగిరితాలూకా అక్కసముద్రంలో 16 తేది వనమహోత్సవం జరిగింది. కాపీల్లారు శ్రీ కోటయ్యాచారిగారు చెట్లను వివిధ ఇకాటుకుటవల వుపయోగములను యీ సందర్భంలో జరిగిన సభలో వివరించారు. వ్యవసాయ డెమాన్ స్ట్రేటరుగారు వ్యవసాయ పద్ధతులనుగూర్చి ముచ్చటించిరి. ఫిర్కా రివిన్యూ యిన్స్పెక్టరుగారి వందన సమర్పణంతో సభ ముగిసింది. సభ అనంతరం 20 చెట్లు నాటబడినవి.

—చెంచు గోపాలకృష్ణయ్య

* * *

కాపుగల్లులో వనోత్సవం

హాలిగారి నగర్ తాలూకా కాపుగల్లులో గాంధీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్ష్యాన, శ్రీ మల్లెకరపు అనంతరామయ్యగారి అధ్యక్షతన 14 తేది వనమహోత్సవం జరిగింది. ఈ వుత్సవంలో వి. శుల్లారెడ్డి, షేక్ బాబావలిష్, మల్లెకరపు శీతారామయ్య ప్రభృతులు పాల్గొనిరి. స్కూలు ఆవరణంలో, పీ[illegible]

మెట్టు ప్రాణంలేనిచీటి:

కాంగ్రెసు పాఠశాల పోర్షన్ల పశ్చిమ ఆవరణాల మధ్య చెట్లు నాటబడినవి.

—వెంకటేశ్వరరావు పూనాడ

* * *

మెట్టు ప్రాణంలేని చీటి!

వార్త చేరిందిగాని తామెవరో రచయితపేరు తెల్పండి! సంతకంలేని వార్తలు ప్రచురించబడవు స్వామీ!

* * *

వినుకొండతాలూకా పంచాయితీ యూనియన్

గుంటూరుజిల్లా వినుకొండతాలూకా గ్రామ పంచాయితీ అధ్యక్షుల సమావేశం వినుకొండలో 15 తేది జరిగింది. శ్రీ పమిడిపాటి శర్మగారు ఈ సభకు అధ్యక్షతవహించారు. తాలూకా పంచాయితీ అధ్యక్షుల యూనియను ఏర్పాటుచేస్తూ, ఆ యూనియనుకు అధ్యక్షులుగా కృష్ణకాలేజి లెక్చరర్ శ్రీ వెంకటరెడ్డిగారిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆర్లె పేరిరెడ్డి (నాదెండ్లవారు) కార్యదర్శిగా పూసల వెంకటేశ్వర్లు (బొల్లపల్లి), మరి ఆరుమంది కార్యవర్గసభ్యులనుకూడా ఎన్నుకున్నారు.

అదేవులలో గౌరవంలను చేసుకొనే అవకాశం కలుగచేయుమని, యూనియనుంలో ఆటవీ కాపుదలనిబంధన రాయబారం పంపాలని; యూనియన్ రిజిస్టరుచేసి నియమావళి తయారు చేయాలని, దీనికి ప్రభుత్వపరిగణను పొందాలని తీర్మానించారు. — ఓ. వి.

* * *

పలుకూరు పిర్యాదు

పంచాయితీ అధ్యక్షులమీద అప్పుడే ఒక పిర్యాదువచ్చింది. దాని విజానిజాలేమిటో విచారించి తెల్పుతాము.

కలెక్టరుగారికి

కావేరయ్య. వరారైసమనిషి వద్ద రైల్వేపాయింట్స్‌మెన్ [illegible] అనే డ్యూటీలోనుంచికూడా వరారైసమనిషి [illegible] ఇంకా ఆరెస్టుగారేదు. పై రైల్వేవారిగురించి డి. టి. యస్. కు ఫోనుచేసి వారిని సస్పెండ్ లో పెట్టించి దర్యాప్తు జరిపించాలని కోరుతున్నాము.

* * *

కలెక్టరుగారికి

కలెక్టరాఫీసు నింపాద్యారం 10 గం. నుండి సా॥ 5 గం. దాకా తెరిపించినందుకు అభినందనలు.

విధిరు జిల్లాలోని స్వామిశాస్త్రి గ్రామాలు తర్పురపల్లిలో [illegible] పార్టీలు [illegible] ఒక్కటే [illegible] లో చిన్న మెట్టభూములు వేసే తర్వాతున్న గుడిసెలు [illegible] మెట్టపైరు ఎక్కడుండాలన్నది. ధాన్యంధరలు భూరిగా పెరిగిపోయినవి. లాభసంతకధాన్యం కూడా లేక వున్న కొలకోసలే భయంకరంగున్నది. పేదలోక్కక ధరలు అందుబాటులో లేకుండా పోతున్నవి. నిత్యజీవితావసర వస్తువుల చింతపండు, మిరపకాయలు, నూనెలు పెసరపప్పు ఆరుతం గా పెరిగిపోయింది. కావున వెంటనే ఎరువులు నిల్వచేయుస్తూ, లేబీపద్ధతిమీద స్టాకు ధాన్యాన్ని స్వాధీనపెట్టుకొని వాక కేంద్రాల్లో కంట్రోలురేటు ప్రకారం అమ్మించే ఏర్పాట్లు చేయవలెను. వర్షాలు లేక్కపోవడంలో 2,3, తేదీ తీసికొని అమ్ముతున్నారు. కొలతలు వరిగాలేవు. కొంత వారిద్దరి పేట్టుకొట్టు వసూలుచేస్తూ రసీదులు యివ్వకుండా గవర్నమెంటుకు చెల్లించకుండా తప్పించుకుంటున్నారు. ఈ అన్నివిషయాల్లో తామ శ్రద్ధ వహించవలసింది గా కోరుచున్నాము.

* * *

డి. యస్. పి. గారికి

టపూరులో కోటు దొంగతనాలు, రౌడీజాలు జాస్తిగా జరుగుతున్నవి. కోటు కొంగ తనం మన్నగుమాటికే ప్రతిభావస్థానం కనుడి పారెంగా వుంటున్నది. అక్కడున్న క్రైం పోలీసుస్టేషను తీసివేయడం చాలా పొరపాటు. ఎన్నోమారులు యీ విషయం తమ నోటీసుకు తెస్తున్నా, తమరెందుకల్లనో గమనించడంలేదు. ఇప్పటికైనా ఆ పోలీసుస్టేషను క్రైమ్ కేసులకోసమైనా మార్చండి. టపూరు క్రైమ్ మహాటూళాలకంటే కట్టి వదినస్పెక్టరును నియమించండి. ఇది మా ఒక్కరిమాటకాదు. పల్లెజిల్లాలో వుండే అందరిమాటనికేసుకు తెస్తున్నాము.

నెల్లూరు ముచ్చట్లు

[7వ పేజి కొరవ]

సంస్కృతం

కనిగిరిలోని విద్యాలయంలో 2 ఫారంనుండి సంస్కృతం ప్రారంభించబడినది.

ఇది అన్నిహైస్కూళ్లలో విద్యాపద్ధతికి భారతదేశ సాంప్రదాయం, సంస్కృతి, జాతీయ వికాసం కలిగించవలెనన్నదేకాదా దీని ప్రధాన సంకల్పము భారతీయ విజ్ఞానమంతా సంస్కృతములో నిబిడీయున్నది. దేశభాషలకు మాతృస్థానం వహించిన సంస్కృతం పరిశీలించబడు పరిశోధించబడగలదు. ఇట్లే మరికొన్ని బోధనాపద్ధతులుకూడా మార్చబడినవి. ముమ్మందు యింకా దాని పరిశోధక గమనించ దగివుందును.

* * *

బహూకరణ

గతనెల 22వ తేదీ విజయవాడలో జరిగిన ఆంధ్రసాంస్కృతిక నాటకోత్సవాల నాటకరచనా పోటీలలో మన పులుగుండ్లరామకృష్ణయ్యగారిచే రచియింపబడిన "కుపోషం" నాటికకు "పుత్తుర రవి"బహుమతి అనందప్రదర్శక వారిచేయివ్వబడినది. ఉత్తమనటనా ప్రదర్శనములో మన యూత్ మంచివారి అమెచ్యూర్ క్లబ్ అక్టిస్ట్ అనే పి. యస్. వారికి సినిమాసెట్ గ్రీ జె. వరలక్ష్మిగారి ఉప్పు బహుమానించబడినది. ఉత్తమనటుడుగా "రాఘవరెడ్డి"పాత్రధారి శ్రీరామరావుమూర్తి గారికికూడా బహుమతి లభించినది. ఆ పాత్రను నాటకీనల్లిదారయ్యేతరించియుండిన [illegible]

ఇంకా ఎంతమంద్రుకోముంటెడివారో! యువతి విజ్ఞానం గౌరవించబడిన "కుపాతా"రచయిత రామకృష్ణయ్యగారి 'తనపుత్రుని విద్యచెంపు'ను గాంచి నింహపురిమల్లె గర్వమొందగలదు.

* * *

రైల్వేచోరీ

ఆయుడాదు రోజులక్రిందట ఉత్తరాదినుండి గూడూరు వండి వస్తూండగా కొందరు రైల్వే నాయర్ల రొడిదలలూపలో బంతి నిలచియుండగా ఎక్కి దారిలో పీయంవస్త్రాల కాఫీగింజలు (రు 2500 లు ఖరీదు) న్ను, రెండు బోరాల యిత్తడింబులు, చెంబులవగైరా సామానులున్ను, మధ్యలో క్రిందకుకోసివేశారు. అది నెల్లూరుకు తెచ్చి చేర్లవెంకటనేపయ్యకు 7 బస్తాల కాఫీగింజలు, కొన్ని యిత్తడిసామానులు సమ్మ రు 750/- లు డబ్బుతీసికొనివేయించారు. తిరిగా మద్దయిలు కెట్టి గాలించేశద్దపున్నారని ససవాబు పేట సబ్ఇన్స్పెక్టరు యస్. ఏ. షెరీఫ్ గారికి తెలిసి చేర్లవెంకటనేపయ్యయిల్లు గత 17 తేది దాడిచేశారు. అందులో ఒకమద్దాయి పారిపోయాడు. మూడ్డగుమద్దాయిలను, చేర్లవెంకటనేపయ్యకెట్టిన అరెస్టుచేసి 20 తేది రిమాండుకు పంపబడిరి. ముద్దాయిల పేర్లు: (1) అల్లూరుకోడురైల్వేపాయింట్స్‌మెన్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ (2) బిట్రగుంట పాపూని షేక అహ్సాను (3) పాలస్టార్ రైల్వేపాయింట్స్‌మెన్ సయ్యద్ అబ్బాస్ భాషాసా (4) చేర్ల వెంకట

నెల్లూరు అడిషనల్ సబ్‌కోర్టులో

O. S. No. 172 of 1952.

పెద్దపాటి గిరెప్పనాయుడు — వాది.

(1) తిరుమూరు వెంకటరమణారెడ్డి (3) గురప్ప వెంకటలక్ష్మమ్మ — ప్రతివాదులు.

1 to 3 ప్రతివాదులకు దావానోటీసు:

యీ దావాలో మీకు నోటీసు నిమిత్తము 27—7—1953 తేదీకి వాయిదా వేయబడివున్నది. సదరు వాయిదానాడు మీరు కోర్టుకు హాజరైమీ అభ్యంతరము తెల్పుకోనియెడల మీ వల్లో తీసుకొని దావా తీర్మానించబడును.

—ఆర్. వి. కృష్ణమూర్తి - వాదిఅడ్వకేట్.

బాడుగకు యిల్లు

నెల్లూరు, కొత్తహాలుకు తూర్పున శ్రీనివాస అగ్రహారంలో (రైలుకోడ్డుకు తూర్పు) జిల్లా బోర్డు ప్రెసిడెంటు కాపురముంటుండిన యిల్లు కాళీఅయినది. వివరములకు:-

C/o జమీన్‌రైతు — నెల్లూరు.

ఫ్రాన్సులో ప్రభుత్వాల పతనం

(4 వ పేజీ తరువాయి)

కొంచెమైనా ఆశ్చర్యపడవలసిన అవసరములేదు.

ఈ అస్థిరత, ఒక ప్రభుత్వపతనానంతరం అనేకమంది మంత్రులు అధికారంలో వుండడం గాని లేక ఒక మంత్రివర్గంనుండి మరొకదానికి బదిలీ చేయబడడంవల్లగాని కొంత తీవ్రత తగ్గించబడుతున్నది.

ఈ ప్రభుత్వాధికారుల నిరంతరమైన మార్పులు దేశ ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు నోచుకోనివిగా చేస్తున్నాయనేది ఎవ్వరు కాదనలేరుగదా!

సైనికదండయాత్ర సంభవించితే జాతికి నష్టం ప్రమాదస్థితిలో మంచబడుతూన్నప్పుడు రెండు ప్రపంచయుద్ధాలతోటి దేశము ఆర్థిక వ్యవస్థ దెబ్బతినియుండగా పరిస్థితి దుస్సహమై పోయినది.

గత రెండు సంవత్సరాలలో అనేక సమయాల్లో ప్రభుత్వాన్ని ఏర్పరచవలసినదిగా కోరినప్పుడు వ్యతిరేకించినా మేనెల 26 వ తేదీ నేను అందులకంగీకరించి, మరుసటిదినం ప్రధాన మంత్రిగా ప్రతిష్ఠాపనమునకై నేషనల్ అసెంబ్లీకి వెళ్లితిని.

బెర్ముడా సమావేశ సమయాన విదేశాంగ వ్యవహారాలలో నాకుగల పరిచయమువల్ల దేశపు ఆర్థిక వ్యవహారాలను బాగుపరచగలనని నాకావదని సంగ్రామించబేతుదలచిరని చెప్పబడినది. కాని ప్రతిష్ఠాపనమున కవసరమైన 314 ఓట్లలో 276 మాత్రం సంపాదించగలిగితిని.

నేను పబ్లికు గాలరీలముందు రంగములో నిలిచి "రాబోవు 18 మాసములలో నేను ఓటమిజెందితే, ఓటర్లవద్దకు వెళ్లి రాజ్యాంగమును సంస్కరించుటకు నాకు మీరు అధికారమిస్తేనే నేను ప్రభుత్వాన్ని ఏర్పరుస్తానని హెచ్చరిక చేస్తూ నన్ను బలపరచవలసినదిగా మిమ్ముల నడుగుచున్నా" నని "రెనోరాంబు" ప్రయోగించినప్పుడు అన్ని ఓట్లుయెలా వీలాగువచ్చాయని నేనిప్పటికి ఆశ్చర్యపడుచున్నాను.

ఈ లాకీదు వారిని మైకమునుండి కదిలించినది. పౌండుస్టెర్లింగు, డాలరు నాణ్యములతో ఫ్రాంకునుకూడ సమరేఖలో నుంచాలని, సైనిక ప్రతాపములనుగూర్చి మంత్రుల గంభీర స్థయిర్యములను లక్ష్యపెట్టక మా భూభాగంపై విదేశి దండయాత్రను ఎదుర్కొనజాలని ఫ్రెంచి సైన్యము సంపూర్ణ పునస్సృష్టి జరగాలని యుద్ధానికి పూర్వమే నేను కోరినప్పుడు జరిగినట్లే మరల జాతీయ జీవితంలో నూతన అనిశ్చయస్థితి సంప్రాప్తం కాబోతుందేమోనని నామిత్రులు ఆశ్చర్యమొందిరి.

అలాంటిదేమియు సంభవించలేదు. అందుకు ఫ్రెంచిప్రజలు గర్వించవలెను.

ఆమోదాన్ని సూచిస్తూ ఉత్తరముల ప్రవాహమును నేను స్వీకరించితిని. ఇకమీదట ఫ్రాన్సు రాజకీయంలో ఎవరికీ సాధ్యముకాని ఒక ప్రధాన సమస్యపై ప్రజాభిప్రాయపు దృష్టిని మరల్చితినని అతివాద పత్రికా ప్రపంచము గుర్తించవలసి వచ్చినది.

వాస్తవంగా జూన్ 21 వ తేదీ రిపబ్లికు ప్రెసిడెంటు పిలచిన పార్టీనాయకుల, పూర్వపు ప్రధానమంత్రుల సమావేశములో, అసెంబ్లీని రద్దుచేయుటకుగల హక్కును చేజిక్కించుకొనుట ద్వారా మంత్రివర్గముల స్థిరత్వము కలిగియుండాలంటే రాజ్యాంగముయొక్క పునర్వివరణ సంగ్రహకార్యక్రమంలో ప్రవేశపెట్టాలని వారిని అంగీకరింపజేసితిని.

నేను అదే ప్రధానసమస్యగా పరిగణించియున్నాను. నాదేశపు పునరుద్ధరణకై, ఆ విధానంలో విజయమొందగలనని ఆశిస్తు

న్నాను. ఫ్రాన్సుస్థిరత్వముతో శాంతి స్వాతంత్ర్య ప్రియ ప్రపంచంగూడా అలాగే భావిస్తున్నదని విశ్వసిస్తున్నాను.

సంపాదక లేఖ

గ్రంధాలయ సంఘం

దర్శిదరిత్రికలో జిల్లా గ్రంథాలయ సంఘానికి శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకోమని సూచించితిని. మా కోరికె మంచిదే కావచ్చును. కాని జిల్లాకేమ్ని గ్రంథాలయ గ్రాంటు గడచిన సంవత్సరం శ్రీ సుబ్బారెడ్డిగారు యీ సంఘ చైర్మనుగా వున్నపుడు వెనుకబడిన ప్రాంతాలకు, ముఖ్యంగా పంచాయితీ గ్రంథాలయాలకు అవసరమైనంత సహాయం జరుగలేదు. యీ పాదర్శ్యాన్ని పురస్కరించుకొని పంచాయితీబోర్డుల ప్రతినిధులమంతా ముందుగా సమావేశమై ముఖాతత్వాలకు, కులతత్వాలకు లోనుగాకుండేవిధంగా ఒకనిర్ణయానికి రాతలంచాము. యీది జిల్లా, ముఖ్యంగా పల్లెప్రజల శ్రేయదృష్ట్యా మంచిదనుకుంటాను. గనుక మా యీ కృషికి తమ ఆశీర్వాదాన్నియిచ్చి తోడ్పడుతూ పత్రికలో ప్రకటించగోరుతాను.

—రావిపాటి మహనంద
(దర్శి ప్రతినిధి)

యూరప్‌లో జాతీయభావం

(4 వ పేజీ తరువాయి)

దారితోపంగాని లేక యూరపులో అమెరికా నాయకత్వంతోసమనిగాని వారు తోటుకేయలేకపోతుంచేరు.

నేడు పురం ప్రజాశక్తుల కెవరెక్కవలసియున్నది. యిప్పటివరకు దురదృష్టవశాత్తు వానినిగూర్చి దురభిప్రాయపడుటలో, వ్యతిరేకించుటలో, ఆలోచనలోనికి తీసికొనకపోవుటలో లేక వాటిమీద విరోధభావములకలిగియుండుట మాత్రం జరిగినది. ఈ శక్తులు అమెరికన్లకు చాలాకాలముగా పరిచయమున్న, ప్రక్క ప్రక్కనయుండి కలసిపోరాదిన ప్రజలు తప్పు చేయరాదు. అయితే వారు నేడు జాతీయసంకల్పముతో నెరిదిన బలమును మరల కూడదీసికొనుచున్నారు. అదియూలమైన, పరింపకేయ నసాధ్యమైన, ప్రమాదకరముగు జాతీయాహాంభావముతో పరాయిరాజ్యాలతోటి, మొదట తమ స్వదేశమునకే ప్రతిఘటన సాగించుటకై నారాజ్ఞాపింపబడి యున్నారు.

అమెరికా విధానానికి బ్రిటిష్ వ్యతిరేకత

నేటి అమెరికాలో జాతీయభావ మెంతవైపు వెల్లివిరుస్తూరయుంటే, మరోవైపు యూరపులో జాతీయభావమునకు తీవ్రమైన వైరుధ్యముతో కూడిన విరోధావిధానమును అమెరికా ఎందుకు అనుసరించవలెనుకుంటో ఆశ్చర్యకరంగావుంది. బ్రిటిష్‌వారుగాని, స్కాండినేవియన్ రాజ్యాలు అమెరికాసంఘాలలో చేరుటకు సుముఖంగా లేకపోవుట చూచుంచి, ఫ్రెంచివారు, జర్మనులు బహిరంగంగా ప్రతిఘటిస్తున్నారు.

అమెరికా యునైటెడ్ స్టేట్సు ప్రజాప్రతినిధులసభ (కాంగ్రెస్) అమెరికా స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించుటకు అత్యాసక్తి కలిగియున్నా వివయం అందరకు తెలిసినదే. ఆ కాంగ్రెసే పశ్చిమ జర్మనీని ఫ్రాన్సు, ఇటలీలతో కలిపేదానికంటే, జర్మన్ సంపూర్ణ ఐక్యతనే జర్మనులు కోరుతూవుంటే ఏల ఆగ్రహించుచున్నదో తెలియుటలేదు. ఇప్పటికి అమెరికా నావికా, విమాన దళములను, కాంగ్రెసును, స్టేట్ డిపార్టుమెంటు, వగైరా వివిధశాఖల పూర్ణత్వమును సాధించుటలో విజయమొందలేకపోతూ, ఇంకోవైపు జర్మనులతో నిండిన విరోధా సైన్య నిర్మాణాన్ని ఫ్రెంచివారు వ్యతిరేకించుటను గ్రహించలేని మనములు వాషింగ్టనులో వున్నారంటే వింతగా వుంది.

కాని యూరపులో జాతీయశక్తులు ఖచ్చితముగా పురకలువేస్తూ సాగిపోతున్నవి. అవి చాలా బలవత్తరమైనవి. సుదీర్ఘంగా ఆలోచించితే వాటిశక్తిని అంచనావేయలేము వాటిని ప్రతిఘటించగల శక్తులుండేదేమోనని విశ్వసించవలసియుండి. జాతీయతా శక్తిని విదేశరాజ్యాలకు వ్యతిరేకంగా సమీకరించబడితే, మతము చేతను, పార్టీలచేతను, వర్గములచేతను, వృత్తులచే విభజింపబడియున్న యూరప్నుండినకూడా అది ఐక్యపరచగలదు. పార్టీ సభలుపెట్టి, ప్రజలనెత్తిన బలవంతముగా రుద్దబడిన ఏ సిద్ధాంతానికంటేకూడా, జాతీయభావము మానవ స్వభావములోనే గాఢముగా పాదుకొనిపోయి చాలా శక్తిసంపన్నమైనది. కమ్యూనిజం ప్రయోగించేటప్పుడు దానికి జాతీయ శక్తులే బలంబే కూర్పులేని, కమ్యూనిజం తిరోగమించేటప్పుడు కూడా దాన్ని ఎదిరించేది జాతీయశక్తులే.

జాతీయభావము మంచికీ చెడుగుకూకూడా శక్తివంతమైనట్టిది. కాని ఒక్క విషయం మాత్రము సత్యం. ఆలోచనలోనికి తీసికొనక పోవుటవలనగాని రవ్యుటులచే అణచబడలేనంత బలిష్ఠ శక్తివంతమైనది జాతీయభావం. కాబట్టి తూర్పు యూరపు శ్వరలో వీము క్తిలయి తీరుతుంది. అలాగే పశ్చిమ యూరపుకూడా అమెరికా పట్టునుండి బయటపడుతుంది.

(న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ రిపోర్టరు — వాల్టర్ లిప్‌మాన్‌ను అనుసరించి)

రెండుసంవత్సరాల అభివృద్ధి

(10 వ పేజీ తరువాయి)

యోగపడును. అదిగాక కేవలము విద్యుదుత్పత్తి కొరకై మాచ్‌ఖండ్ మున్నగునవేగాక, బొగ్గుతోను చమురు వడుమ యంత్రములనుకూడ నెలకొల్పచున్నారు.

జనుము, ప్రత్తి ఉత్పత్తి

దేశవిభజన కాగానే మన దేశములోని యంత్రములకు కావలసిన ముడిపదార్థములకొరకు చాలవిశేషముగనుండెను కలకత్తాలోని జనుము యంత్రములకు కావలసిన జనుము పాకిస్థాన్ నుండి రావలసియుండెను, దీనిలో అనేక చిక్కు సమస్యలు ఉత్పన్నమై యంత్రములకు పూర్తి పనిలేకుండెను. అందులకై జనుము ఉత్పత్తికి బెంగాల్, బీహారు, ఒరిస్సా, అస్సాం ప్రభుత్వములు ప్రత్యేకమైన శ్రద్ధగైకొని, ప్రయత్నములు సాగించిరి. 1950 సంవత్సరములో 3 లక్షల 30 వేల బేళ్ల జనుము ఉత్పత్తికాగా 1951 లో 17 లక్షల 70 వేలు ఉత్పత్తి యాయెను. అటులనే మనకు దూదికూడ తగినంత లేకుండెను. నూలుఉత్పత్తి, వస్త్రఉత్పత్తి చాల తగ్గియుండెను. హెచ్చుధరలతో ఈజిప్టు మున్నగు దేశములనుండి దూదిని దిగుమతి చేయవలసియుండెను. అట్టిది 30 లక్షల బేళ్లనుండి 33 లక్షలకుపైగా పెరిగినది.

ఇప్పుడు అమలులోనున్న నీటిపారుదల విద్యుచ్ఛక్తి ప్రణాళికలమీద ఐదుసంవత్సరములలో 518 కోట్లు రూపాయలు వెచ్చింప సంకల్పించిరి. అందులకు తొలిరెండు సంవత్సరములలో 190 కోట్లు ఖర్చుచేయబడెను. విద్యుచ్ఛక్తి వినయములో అంచనా వేయబడిన దానికన్న యెక్కువగనే యీ రెండు సంవత్సరములలో పనిజరిగెను.

భాక్రానంగల్ మీద 1953 మార్చివరకు 55 కోట్లు ఖర్చుచేయబడెను. దామోదర్ వ్యాలి ప్రాజెక్టుమీద 46 కోట్లు వెలవైనది. హీరాకుడ్ మీద 24 కోట్లు ఖర్చుఅయినది. ఇకన్నియు అనుకొన్న కాలములో పూర్తయి వివిధ లాభముల నొసగుచు, ఆశించిన ఫలముల నొసగగలవని విశ్వసించుచున్నాము.

ఐదు క్రొత్త ప్రాజెక్టులను ప్రణాళికలో చేర్చియున్నారు. పరిశోధనలు యింకను పూర్తికాలేదు. అందులోనే కృష్ణాలోయ ప్రాజెక్టును చేర్చియున్నది. దానికి సంబంధించిన వివరములను ఇంజనీర్లు యివ్వవలసివాని కేంద్ర ప్రభుత్వమువారు ఈసంవత్సరం కాకపోయినా, వచ్చేసంవత్సరమైనా పని ప్రారంభింతురని ఆశించుచున్నాము.

మద్రాసు రాష్ట్రాకు సంబంధించినంతవరకు తుంగభద్ర ప్రాజెక్టు అన్నిటికన్న పెద్దది. క్షామ ప్రాంతమైన రాయలసీమలో కొన్ని తాలూకాలకు ప్రస్తుతము అది ఉపకరించును. రాయదుర్గం జిల్లాకు ఈనెల 1 వ తేదీ నీర్లు వదలుటకూడా జరిగింది. మంగళకరమైన శుభ జలోత్సవమునిదే దానిని పేర్కొనవచ్చును. అదియే క్షామనివారణ ప్రయత్నమునకు నాంది. మద్రాసు తరఫున 1953 సంవత్సరం మార్చి వరకు 15 కోట్ల 88 లక్షలు వెచ్చింపబడెను. ఇంకా నాలుగుకోట్ల పని జరుగుచున్నది. భవానిసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తియైనది. 8 కోట్లవరకు దానిమీద ఖర్చాయెను.

ఈవిధముగ అన్ని రాష్ట్రాలలో, అన్ని శాఖలలోను పని చురుకుగ జరుగుచున్నది. తొలి విఘ్నములు దాటిపోయెను. మన ఇంజనీర్లు తలసిన అనుభవమును గడించుచున్నారు. ఇక పని యింకను చురుకుగ కాగలదని విశ్వాసము. తలసిన అర్థిఃస్తోమతిని గడించుకొని అనుకొన్న కాలములో ప్రణాళికలోని కార్యములను పూర్తిచేసి, తర్వాతి పంచవర్ష ప్రణాళికకు సుస్థిరమైన పునాదివేయగలరని ఆశించుము. జరిగినపనికి సంతోషము వెలిబుచ్చి ప్రభుత్వమునకు సాయపడుచుండవలయును.

[ఆలిండియా రేడియో, విజయవాడ కేంద్రము సౌజన్యంతో]

కాళీస్థలం అమ్మకం

నెల్లూరుదర్గామిట్టలో ట్రంకురోడ్డును ఆనుకొని, సెటిల్‌మెంటు ఆఫీసుకు దక్షిణముగా వుండే కాళీస్థలం 72 అంకణముల ప్రదేశము విక్రయించబడును. మంచిగాలి, మంచినీళ్లు, ఆరోగ్యకరమైన ప్రదేశము.

వివరములకు :-

C/o జమీన్‌రైతు — నెల్లూరు.

ప్రభాతప్రెస్-నెల్లూరు

పెళ్లిపత్రికలు

అన్ని రకముల అచ్చుపనులు అందముగా చేయబడును.

పంచవర్ష ప్రణాళిక రెండు సంవత్సరాలలో అభివృద్ధి

(3 వ పేజీ కొరవ)

కాశీకు సంబంధించిన రాడార్ సెక్షన్ పరికరముల నిర్మాణకాల మున్నగునవి చేరేయున్నవి.

సింధ్రీ ఎరువుల కర్మాగారంమీద 51 వ సంవత్సరంవరకు 18 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడెను, ఇంకా 6 కోట్లకుపైగా వెచ్చించి అభివృద్ధిచేయవలసియున్నది. 51 సంవత్సరములో 31 వేల టన్నుల అమోనియం సల్ఫేటును, 52 సంవత్సరంలో రెండు లక్షల ముప్పదివేల టన్నులను ఉత్పత్తి చేయబడెను. చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీమీద 51 సంవత్సరంకు ముందు 11 కోట్ల 60 లక్షలను, ఈ రెండు సంవత్సరములలో 316 లక్షలను ఖర్చించిరి. తొలి సంవత్సరం 17, రెండవ సంవత్సరం 36 రైలింజనులు తయారుకాబడెను. బెంగుళూరులోనున్న ఇండియన్ టెలిఫోన్ ఇన్‌డస్ట్రీస్‌మీద రెండు సంవత్సరములలో ఒక కోటి రూపాయలు ఖర్చుపెట్టబడెను. విశాఖపట్టణములోనున్న హిందూస్థాన్ షిప్‌యార్డుమీద 51 లో 232 లక్షలును, 52 లో అప్పుగ యిచ్చిన 28 లక్షలు, విరాళముగ యిచ్చిన 110 లక్షలతో సహా 329 లక్షలు వెచ్చింపబడెను. దీనిమీద ఐదు సంవత్సరముల కాలములో 14 కోట్లు వెచ్చించుటకు నిర్ణయించిరి. రాష్ట్రీయ ప్రభుత్వములు కలపెట్టిన వాటిలో భద్రావతిలోనున్న మైసూరు ఐరన్ అండ్ స్టీల్ వర్క్సు, యు. పి. ప్రభుత్వము వారి సిమెంటుఫ్యాక్టరీ, యు. పి. ప్రిసిషన్ ఇన్‌స్ట్రుమెంట్సుఫ్యాక్టరీ, మధ్యప్రదేశ్‌లోని నేపా పేపర్‌మిల్సు ముఖ్యమైనవి. వాటాదారుల కంపెనీలలో సిమెంటు ఉత్పత్తిలోను, మాలు ఉత్పత్తిలోను చాల అభివృద్ధి కానిపించుచున్నది. కలసిన కుటీర పరిశ్రమలతోపాటు, పెద్ద పరిశ్రమల ప్రోత్సాహమున్న గాని శీఘ్రాభివృద్ధి కాజాలదని కేంద్రప్రభుత్వముపూర్తిగ విశ్వసించుచున్నది. భూగర్భశాస్త్ర పరిశోధనలకును గనుల శోధనలకును ప్రణాళికలో 166 లక్షలు కేటాయించియున్నారు. గడచిన రెండు సంవత్సరములలోను శీఘ్రగతి పనిని ప్రారంభించిరి.

జరుగవలసిన పనులు

ఇంకను పని చురుకుగ జరుగవలసియున్నది. రాకపోకల సౌకర్యములు దేశాభివృద్ధికి చాలా అవసరము. ముడిపదార్థములు, బొగ్గు, సిమెంటు, చక్కెర, ఇనుము మున్నగు పదార్థములు ఒక చోటినుండి మరొకచోటికి విరివిగ పోవుటకు వసతులు లేకున్న దేశపురోభివృద్ధికి నిరోధముగనుండును. రైళ్లు, రేవులు, ఓడల నిర్మాణము, టంకెలు, రోడ్లు ఇంతివిరాలా సౌకర్యములు ప్రణాళికలో చేర్చబడుటయేగాక యీ రెండు సంవత్సరములలో చాల పనులు తీసుకొనబడినవి. రైళ్లలో యెక్కువ భాగము వున్న దానిని అభివృద్ధి చేసుకొనుట అవసరముగనున్నది. యుద్ధకాలములో పాతబడిన యింజనుల పెట్టెలు మార్చి క్రొత్తవి వేయుటయును, తీసివేసిన రైలు మార్గములను మరల వేసికొనుట, యెక్కువగ రవాణా సౌకర్యములకు ప్లాటుఫారములను వెడల్పుచేయుట జరుగుచున్నది. బెజవాడ - మద్రాసు రైలును వెడల్పు చేయుచు అనేక స్టేషనులలో ఎక్కువ బండ్లు ఒక్కసారిగ నిలుచుటకు వసతులు యేర్పాటు చేసికొనుచున్నారు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, కొచ్చిన్ రేవులను అభివృద్ధి పరచుచున్నారు. కాండ్ల మనకు దక్కక పోయినందులకు కచ్ఛలో నిర్మింపవలసిన కాండ్లా రేవుకు ప్రణాళికలో పన్నెండు కోట్లు కేటాయించియున్నారు. అందులకు 290 లక్షల రూపాయలు యిప్పటికి ఖర్చు అయినవి. చిన్న చిన్న రేవులు మరికొన్ని నిర్మింపబడుచున్నవి.

రాజమార్గములకు ప్రణాళికలో 27 కోట్లు ఖర్చుపెట్ట దలచినారు. అందులకుగా యీ రెండు సంవత్సరములలో ఏడున్నరకోట్లు ఖర్చు పెట్టిరి. 68 పెద్దవంతెనలను నిర్మింప నిశ్చయించి, అందుము 40 వంతెనలను యీ ప్రణాళిక కాలములో పూర్తిచేయ సంకల్పించియున్నారు. ఇప్పటికి 17 వంతెనలు పూర్తియైనవి. ఆంధ్రదేశములో పెన్నానదిమీద నెల్లూరువద్ద వంతెన కట్టుచున్నారు. 51 సంవత్సరం నాటికు పూర్తి కాగలదు. ఆలమూరువద్ద గోదావరివంతెన అలక్ష్యమగుచుండుట విచారకరము. ఏ స్థలమున ఏ దిక్కుకు కట్టవలయునో అనుదానిలో భేదాభిప్రాయములు కలిగినందున ఆలస్య మగుచున్నది. దానిని త్వరలో ప్రారంభించి పూర్తి చేయుట ఉచితము. ఇతర చిన్నరస్తాలను నిర్మింపబడుచున్నవి. ఈ ప్రణాళిక ననుసరించి యుటీవల కరాలా కట్టేరిలను లాలా గ్రామము లలో పెట్టిరి. రెండువేల బహాళ్లగల గ్రామము లలో పోస్టాఫీసులను నెలకొల్పుట అను కార్యక్రమమును పూర్తిచేసిరి.

వైద్య సదుపాయాలు

ఈ ఐదు సంవత్సరములలో ఆరోగ్యవిధానముమీద 100 కోట్లు వెచ్చింపదలచియున్నారు. పరిశోధన సౌకర్యములకు మలేరియా నిరోధక కార్యక్రమము, క్షయరోగనివారణ, క్రిమికీటకములకు, సంతాన నిరోధక కార్య విధానాలకు కేంద్రప్రభుత్వమువారును, ఆసుపత్రుల అభివృద్ధి, డాక్టర్లు, నర్సులు, కాంపౌండర్లకు శిక్షణ కేంద్రములు, మలేరియా చికిత్స, మంచినీటి సౌకర్యములు, జలదారులు మున్నగు వాటికి రాష్ట్రప్రభుత్వములును బాధ్యత వహించి పనిచేయుచున్నారు. అన్ని శాఖలలోను పనులు జరుగుచున్నవి.

విద్యాభివృద్ధి

ఈ ఐదు సంవత్సరములలో విద్యకై 152 కోట్లు కేంద్రరాష్ట్ర ప్రభుత్వములు ఖర్చుపెట్ట దలచినవి. ఇందులకు తొలి రెండుసంవత్సరములు దాదాపు 40 కోట్లు ఖర్చుచేసినవి. ప్రాథమికవిద్య మొదలు యూనివర్సిటీ విద్య వరకు అన్నిటిలోను అభివృద్ధిని మనము చూచుచున్నాము. వృత్తిశాలాలల మీదను ఆరుకోట్లు ఖర్చుపెట్టిరి.

వెనుకబడిన జాతులు

మన్య ప్రదేశములను, కొండజాతులను, అభివృద్ధి పరచుట కేంద్రప్రభుత్వం ప్రత్యేక బాధ్యతయైయున్నది. ఇందులకు 12 కోట్లు వెచ్చింప సమకట్టి ఈ రెండు సంవత్సరములలో మూడుకోట్లకు పైగా ఖర్చుచేసియున్నారు.

వెనుకబడిన తరగతుల విషయమై శ్రీ కాకా కాలేల్కరుగారి అధ్యక్షతక్రింద విచారణ సంఘము నేర్పరచియుండిరి, వారిని యే పద్ధతులపై అభివృద్ధి కావింపవలయునో ఆలోచించుచున్నారు. రాష్ట్రప్రభుత్వములు యీ విషయమై శ్రద్ధవహించు చున్నందులకు సంతసము.

ఆహార అభివృద్ధి

ఈప్రణాళికా ప్రధానకార్యము ఆహార అభివృద్ధి. దేశములోనిదిండికొరతనుతీర్చ, పెద్దప్రణాళికలను ప్రభుత్వము తలపెట్టి యున్నారు... సాధించుచున్నారు. మన ఎగుమతుల ద్వారా సంపాదించుచున్న డాలర్లు ఆహారపు దిగుమతులకై వెచ్చించుచుండుట దేశాభివృద్ధికి తోడ్పడజాలదు. యుద్ధానంతర కాలములో వెయ్యి కోట్ల రూపాయల విలువగల డాలర్లు, స్టెర్లింగులను విదేశములలో కొనుగోలుచేసిన తిండికై, దాని రవాణాకై ఖర్చుపెట్టి యుండవచ్చును. అందులకై మాడు విభిన్న రంగములలో ఆహారఉత్పత్తికై కేంద్రరాష్ట్ర ప్రభుత్వములు ప్రయత్నములు విరివిగ సాగించుచున్నవి. కేంద్ర సాయ శాఖవారు బంజరు భూములను ట్రాక్టర్లమూలముగ సాగులోనికి తెచ్చుచున్నారు. గొట్టపుబావులు, యింజన్లద్వారా నీటితో సాగుచేయించుట, మంచిరకపువిత్తులను పంపిణీ చేయుట, మంచి విత్తనములను విస్తారముగ పంచిపెట్టుట మున్నగునవి వారు సాధించుచున్నారు. నీటిపారుదల శాఖవారు దామోదర్ నదిమీద ఆనకట్టలు కట్టుచున్నారు. భాక్రానంగల్, హీరాకుడ్, బెంగాల్ లో మయూరాక్షి, తుంగభద్ర, భవానిసాగర్ మున్నగు పెద్ద నీటిపారుదల స్కీములను తీసికొని పనిచేయుచున్నారు. ఇవన్నియు పంచవర్ష ప్రణాళికకుముందే ప్రారంభమైనవైనను, వానిని పూర్తిచేయవలసిన ఆవశ్యకతను గుర్తించి ధనసహాయముతో పనిసాగించుచున్నారు. వీనిలో పెక్కు విద్యుచ్ఛక్తి కారకములు కూడ

కొరవ 9 పేజీలో

ఇనాం రైతులకు అన్యాయం

[3-వ పేజీ కొరవ]

ఈ త్తిరువులను కొన్ని సందర్భాలలో రద్దుపరిపించుటలో విజయమొందిరి. దీన్నిబట్టి కొందరు అప్పీళ్లు చేయకుండిన భూస్వాములు కూడా ప్రయత్నించియుంటే బాగుండేదని భావిస్తున్నారు. అప్పీలు కాలము ఎన్నడో దాటిపోయినది. కావున ఆ విషయం వారేమి చేయజాలక పోయిరి. రైతుల పక్షానకూడా యీలాంటి దృష్టాంతరములు కొన్ని వున్నవి. ప్రస్తుతం రాబోవు బిల్లులో ప్రభుత్వం, నష్టపడిన పక్షం కాకపోయినప్పటికీ, కాలనిర్ణయం లేకుండా ట్రిబ్యునల్సు ముందు అప్పీళ్లు దాఖలు చేయు అధికారమును కోరుచున్నది. నష్టపడిన పక్షాలు సరకుచేసినా లేకపోయినా వాళ్లెనుక సంవత్సరాలక్రిందట తీర్మానించబడిన కేసులలో ప్రభుత్వం అప్పీళ్ళు దాఖలుచేయగలదన్న మాట. దీనిఫలితం, బలవత్తరమైన ప్రభుత్వం దీనరైతులమధ్య రెండవ దఫా వ్యాజ్య కారణ మౌతుంది. ప్రభుత్వ వాదాన్ని బలపరచుటకు పల్లెకు పాత్రిసిబ్యూటరు లున్నారు. దీనరైతులు దిక్కులేని వారౌతారు. ప్రథమ వ్యాజ్యాలు భూస్వాములు రైతులమధ్య జరిగినవి. వాటిలో రైతులు అలసటకొంది పోయారు. వున్న కాసులు విపోయాయి. నష్టకష్టాలున్న యిరుపక్షాలు వారివారి కేసులలో పోరాడి సంతృప్తికొంది యుండగా, ఈ విషయాన్ని ప్రభుత్వం ఎందుకు పునః ప్రారంభం చేయవలసివచ్చినది? అన్ని రకాల ఎస్టేట్లను రద్దు పరచుటగురించి ప్రభుత్వ నిశ్చిత విధానమైయున్నది. బిల్లులో చెప్పబడినట్లు "ఒక గ్రామం ఇనాం ఎస్టేటు కాదు అండర్ టెన్యూర్ ఎస్టేటా లేక ఎస్టేటు పొరపాటా అనే దానిపై అప్పుడప్పుడు బయలుదేరునట్టి, ప్రభుత్వం వాదం చేయవలసివచ్చు కేసులలోమాత్రమే తమ అప్పీళ్లను ప్రభుత్వము పరిమితము చేయవలదాయని ప్రభుత్వం చెప్పవచ్చును. ఈ వాక్యము ఎట్టి అర్థాలనైనా ఇవ్వగలదో మనం సులభంగా గ్రహించవచ్చు. ఈ చట్టం 67 వ సెక్షను (రూల్సుచేసే అధికారము) క్రింద, ఈ అధికారమును రెవిన్యూ అధికారులకు సంక్రమింపజేయవచ్చును. అప్పుడు కావలసినన్ని అప్పీళ్ళుండగలవు. ఒక అప్పీలు గెలుచుట అంటే రైత్వారీ గ్రామాన్ని ఇనాం గ్రామంగా మరలా మార్పు చేయడ మన్నమాట. పరిహారాన్ని మరలా పొందడమన్నమాట. శిస్తుతగ్గింపులను రద్దుపరచడ మన్నమాట. ఈలాంటి పొరపాట్లు చాలా పుట్టుచిస్తున్నవి. ఎందుకల్లనంటే "ఎస్టేటు" నిర్వచనమే అసంపూర్తిగా వున్నది. దానికి తీసుకవస్తామన్న సవరణ ఇంతవరకు ప్రవేశపెట్టబడలేదు. ఈ ఎస్టేటులలో ఎక్కువభాగం రాబోవు ఆంధ్రరాష్ట్రములోనే వున్నవి. నాల్గుసంవత్సరములు ఓపికపట్టిన ప్రభుత్వం మూడుమాసములు ఓపికపట్టలేదా? మారిన ఆంధ్రరాష్ట్రమే అవినయమై జాగ్రత్తపడదా? ఈ ఆలోచనతోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన ఎస్టేట్ల శిస్తుతగ్గింపు సవరణబిల్లుకూడా గత ఏప్రిలులో విరమించబడినది. పరిహారము, పాముదారుల భూములకు సంబంధించిన రెండు సాంకేతికముల్ల భావము ఎస్టేట్ల రద్దుచట్టము (1948) సవరణగా తీసుకరాబడిన 1950 చట్టము I లోనే పొందుపరచబడి యున్నది. మరలా విచారణ కోసమని, సరిచూచుకొనుటకని మొత్తం మొదటి చట్టాన్ని సవరణచేయవలసిన అవసరమేమి కన్పించుటలేదు.

సిమెంటు రేకులు

మా వద్ద ఎల్లప్పుడు దొరకును

వారడుగు పెంచలయ్యశెట్టి & బ్రదర్సు

సంతపేట — నెల్లూరు

పాత్రుడుగారి బాల సంజీవిని (Regd.)

పిల్లల లివర్ & ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 85254 ను.

బ్రాంచి: 7, నారంగవారివీధిలోని తూర్పువీధి - కుంభకోణము.

☞ అన్ని మందుల షాపులలోను దొరకును.

★ 'క్లుప్తజీవి' శ్రీ వాగినేని వెంకయ్య ★

గలరు. కనుక, వారికి చెందటినుండీ ఆ నెల్లూరు, గుంటూరు మెట్టభూములకు, కరవుచే, ఎండలచే, దాహముచే, చారిపురుగులచే బాధ కలుగు ప్రాంతాల రక్షించాలనే తాపం ఆయనకు కల్గుటలో ఆశ్చర్యములేదు. కాని మరెందరి వలెనో గాక, ఆ ప్రాంతాలకు మాగాణి వసతులు కావాలని గ్రహించిరి. అందులకై ప్రాజెక్టులు కావాలన్న మా నినాదాన్ని అందుకొనిరి. ఎన్నాళ్ళనుంచో, తమ పూర్వ భూముల మరదలలో కొసికట్టున్న గుండ్లకమ్మ నీటిని, ప్రాజెక్టుద్వారా వంగోలు తాలూకాకు రక్షణ కల్గించాలన్నారు. వంగోలు లీడర్లద్వారా ఉద్యమాన్ని నడిపినారు. జయప్రదంగా పొందలేకుండిరి. పిమ్మట, సంగమేశ్వరం, కొత్త కనుమ, సోమశిల ప్రాజెక్టులకు, సంఘాన్ని నిర్మించిరి. దానికి నేను అధ్యక్షుడను. వారు కార్యదర్శిగా ఎన్నో సంవత్సరాలు కృషిచేసిరి. ఎన్నో కరపత్రాలు పంచిరి. అంతా వారి ఖర్చులపైననే. ఈ దళ ఆ ఉద్యమఫలితమే ఈనాటి పులిచింతల, నందికొండ, సోమశిల, సిద్ధేశ్వరపు అంకోశనలు, ఉద్యమాలు, వీటన్నిటికై వాని సంఘాలన్నిటిలో ప్రధానులై కృషి చేస్తున్నారు. రైతాంగ విద్యాలయమందు సహకారోద్యమం గురించి నరసింహాశేఖర సత్యనారాయణగారెంత పట్టుదలతో, పాండిత్యంతో ఉపన్యసింతురో, అంతగట్టిగా ఆంధ్ర ప్రాజెక్టుల గురించి శ్రీ వెంకయ్య పాఠాలు చెప్పుదురు. ఈనాడు మన రైతాంగపు అదృష్టముకలన మరెందరో ప్రజాసేవకులు ప్రాజెక్టుల సాధించుటకై అత్యంతమగు కృషి, పాండిత్యము, సేవ వహిస్తున్నారు. వారే మన పండిత మోటూరి, ముక్త్యాల ప్రసాదు! వారికి ముందుగా రైలుకేరిరి మన వెంకయ్య! ఆంధ్రా ప్రాజెక్టుల గురించి, మాగాణి పెంపకము గురించి వీరు మగ్గురినున్న పట్టుదల, కార్యదక్షలత మరెందరిలో లేవు!

ఈ మధ్య మన కోనూరి కన్నయ్య, వట్టికోటి రామయ్య, గుర్రం మల్లయ్య, ఆచెంట్ల సత్యాలు వెంకటయ్యగారలు నందికొండప్రాజెక్టు సంఘం ద్వారా యీ మహాకార్యానికి పుత్సాహం, బలం కల్గించుచున్నారు. వీరంతా నాగయ్యగారివలెనే, పట్టుదల, కార్యదక్షత, నిలకడ ప్రకటింతురని ఆశింతు!

సకాల సేవచేయుడంలో ఆయనకే ప్రథమ తాంబూలం. 1948 లో కరువువచ్చింది. వంగోలుతాలూకా గ్రామాలు పాడైపోయెను. నేనే ముమ్మందు ఆ ప్రాంతాలకు పోగల్గితి. అప్పటికే ముందే వెంకయ్య ధాన్యాలు పంచిరి ఆర్తులైనవారికి. పిమ్మట యిండ్లు కట్టుకొనుటకు కర్రెలు పూనుకొనెను. ఆ దొంగులు, కలప సక్రమంగా పంచునట్లు చేయుటకై వెంకయ్య నిలబడియుండిరి.

ఎందరో నాకు శిష్యులైరి. కొందరు సేవకులైరి. వారిలో యెందరో యేదో పొలకారణంపైన సేవామార్గములు విడనాడిరి. నాగారికీయ ధోరణినే వ్యతిరేకించిరి. ఇందుకేనాటికి సర్వవిధాలా మా రాజకీయార్థిక సేవా ప్రతమందు హృదయపూర్వకముగు విశ్వాసముతో సహకరించ గల్గువారు ఎందరు? ఆ కాలమునుంచి ప్రియపాత్రులగు ప్రజాసేవకులలో గౌ. రెడ్డి, లక్ష్మీనారాయణ, హరికృష్ణ చౌదరి, రమణ, రాజా, కొండలగు రాజకీయేతర సేవాప్రయుల శ్రేణిలో వుండువారు మన నాగినేని! ఇట్టివారే యింకెందరో కావాలి. వారిని పిల్చు కొనుటకే, పెంచుకొనుటకే యీ నాగినేని లాంటివారిని నే కప్పరలేదు.

కలం చిత్రం

(2 వ పేజీ తరువ)

శనెన్నో పోరాటాలు చేస్తూ కేవృన్నా యీ 30 సంవత్సరాల సేవావ్రతానుష్ఠానమందు ఎందరు సేవకుల గురించో దురభిప్రాయములు పొందుతూ వుంటిని. కాని వారి చెందరినో కేరటీసి, పాలుపోసి పెంచితి వుత్తములైన వారిని ఆ శ్రద్ధ చేత పోగొట్టుకొంటి. ఇది నాలాంటి ప్రజాసేవకులందరికీ సహజమే! ఐనా నాకొక అదృష్టంగలదు. నన్ను వదలక, నా కల్లప్పుడు అరమరలేకుండా మంచిచెడ్డలు చెప్పతూ, ఎట్లయినా నాతోటే నిల్చియుండు నిజమగు సలహాదారులలో వెంకయ్యగారొక్కరు. ఆయనొక ఆదర్శమగు బాధ్యతాయుత ప్రజాసేవకులు. వారికి రైతులు, దీన జనులు కృతజ్ఞులు.

శ్రీ తుమ్మల సత్యనారాయణమూర్తిగారి పెళ్లి కట్నాలు

——

ప. గోదావరిజిల్లా పిప్పర వాస్తవ్యులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు తన పుత్రిక సౌ॥ సత్యవాణి గారికిని, మద్ది సుదర్శనంగారి పుత్రులు ఆయుష్మాన్ రంగనాథరాయిగారికిని—శ్రీ మద్ది సుదర్శనంగారి పుత్రిక సౌ॥ ఇందిరాదేవి గారికిని, శ్రీ తుమ్మల వీరభద్రరావుగారి సోదరులు శ్రీ సూర్యనారాయణమూర్తిగారికిని- 5-7-53 తేది చిరతానూరులో జరిగిన వివాహముల సందర్భమున ఆంధ్రదేశంలోని కొన్ని సంస్థలకున్నూ—కొన్ని పత్రికలకున్నూ యీ క్రింది విధంగా విరాళమిచ్చి మార్గదర్శకులైనందుకు శ్రీ సత్యనారాయణ గారిని అభినందిస్తున్నాము.

విరాళములు.

1)	ఆర్యవైశ్యమహాసభ, మద్రాస్	రు. 116-0-0
2)	హిందూ స్త్రీ పునర్వివాహ సహాయకసంఘం, నర్సాపురం	516-0-0
3)	శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, పెనుగొండ	116-0-0
4)	శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, గుంటూరు	116-0-0
5)	వైశ్యసంఘం, పిప్పర	250-0-0
6)	ప్రావిన్షియల్ వైశ్య ఎడ్యుకేషనల్ ఫండు, బళ్లారి	116-0-0
7)	వైశ్యసేవా సదనం, రాజమండ్రి	116-0-0
8)	బాలసరస్వతీ స్త్రీ సమాజం, తెనుకు	50-0-0
9)	వైశ్యవిద్యానిధి, గుంటూరు	250-0-0
10)	శారదానికేతన్, గుంటూరు	25-0-0
11)	శ్రీ కృష్ణాశ్రమం, గుంటూరు	500-0-0
12)	శ్రీ శ్రద్ధానంద హరిజన పాఠశాల, తెనాలి	116-0-0
13)	ఆర్యవైశ్య యువకుల సాహితీసంఘం, గుంటూరు	58-0-0
14)	జిల్లాహైస్కూల్సు & కాలేజ్సు అసోసియేషన్, ఏలూరు	58-0-0
15)	ఆర్యవైశ్య సంఘం, పెద్దాపురం	25-0-0
16)	జైహింద్ క్లబ్, గుంటూరు	50-0-0
17)	మద్దివారి అన్నసత్రం, బ్రాహ్మణకోడూరు	50-0-0
18)	నారనాథ ఆశ్రమం, భూర్జ్ల	58-0-0
19)	కాశీ వైశ్య సత్రం, గుంటూరు	25-0-0
20)	"వాహిని" పత్రిక, విజయవాడ	25-0-0
21)	"మార్గసేవ" పత్రిక, విజయనగరం	25-0-0
22)	"వైశ్యమిత్ర" పత్రిక, పెంటపాడు	25-0-0
23)	"భారతీయవైశ్య" విజయవాడ	58-0-0
24)	"నవయుగ" నెల్లూరు	25-0-0
25)	"దక్షిణ వైశ్య" నెల్లూరు	25-0-0
26)	"జమీన్ రైతు" పత్రిక, నెల్లూరు	25-0-0
27)	"వాణి" పత్రిక, బళ్లారి	25-0-0
28)	"జనబంధు" పత్రిక, నర్సాపురం	25-0-0
29)	"వ్యాయామశిక్ష" పత్రిక, గుంటూరు	25-0-0
30)	"కాంగ్రెస్" పత్రిక, మద్రాస్	25-0-0
31)	"గుంటూరు పత్రిక", గుంటూరు	25-0-0
	మొత్తం	2944-0-0

రైతు పంచాంగం

వర్షం

1953 జూలై 25, 26, 27 తేదులలో కటక జలరాశిన, రవి, కుజ, బుధ, కేతువులు, మకర జలరాశిన చంద్ర రాహువులు, పరస్పరము చూచుట వలన వర్షంకురియగలిగిన కారణములగలరు.

ఆశ్లేషకార్తె

1953 ఆగష్టు 2 తేది ఆదివారము రాత్రి 2-29 గంటలకు ఆశ్లేషకార్తె ప్రవేశం, అర్ధజల రాశి, అతివృష్టి.

1953 జూలై తిథులు

25 శని చతుర్థశి రాత్రి గం. 7-49 వరకు
శ్రే. వ 6-54 గం వ. రా. వ గం 3-22 మొ గం. 4-56 వరకు

26 ఆది ◯ పూర్ణిమ రాత్రి గం. 6-21 వరకు
రా. వ గం 10-43 మొ. 12-15 వరకు

27 సోమ బహుళపాడ్యమి సా. 4-29 వరకు.
వ రా. 9-33 మొ. 11-3 వరకు.

28 మంగళ విదియ ప 2-18 వరకు.
వ రా. 11-4 మొ. 1-34 వరకు.

29 బుధ తదియ ప 11-51 వరకు.
వ రా. 8-36 మొ. 10-5 వరకు.

30 గురు చవితి ప 9-15 వరకు.
వ రా. 9-46 మొ. 11-15 వరకు.

31 శుక్ర పంచమి ఉ 6-37 వరకు.
షష్టి తె. 3-59 వరకు. వ. రా. 2-13 మొ. గం. 3-42 వరకు.

వి.రా: 1953 జూలై 26 తేది ఆదివారం గ్రస్తోదయ చంద్రగ్రహణం సాయంత్రం 4 గం॥కు, స్పర్శశుద్ధ మోక్షకాలం రాత్రి 7-47 వరకు. పగలు భోజనములులేవు. రాత్రి 8 గం॥కు భోజనంచేయవచ్చును.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

జమీన్దారీ రద్దుచట్టం

సిస్తుతగ్గుదల చట్టంతో కలిపి
హైకోర్టు అడ్వకేటు: శ్రీ ఆర్. వెంకట సుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి.
వెల: రు 1-0-0 పోస్టేజి వేరు.
జమీన్ రైతు నెల్లూరు

జమీన్ రైతు చందా

సంవత్సరచందా	రు 6-8-0
అర్ధసంవత్సరచందా	3-4-0
విడిప్రతి	0-2-0

నాటకాలకు
స్టేజి మైకుతో ఏర్పాట్లు
చేయబడును

★ ★ ★ ★

యం. కుప్పుస్వామి
ఎ. పి. యస్. రేడియోసర్వీస్,
ట్రంకురోడ్డు—నెల్లూరు.

రు 5 లకే
నిజమయిన చేతిగడియారం
ఫౌన్టన్ పెన్ కూడా



మా వ్యాపారం అభివృద్ధికోసం - మా కొత్త పద్ధతి ప్రచురపరచుటకోసం 10 సం॥ గ్యారంటీగల చేతిగడియారమున్నూ, అమెరికా స్టాండర్డు 'మార్షల్' ఫౌన్టెన్ పెన్ యున్ను రు 5/- లకే ఇవ్వబడును. రు 1-2-0 పోస్టుఖర్చులు ఎక్స్ట్రా. సరిపోకుంటే వాపసు తీసుకుంటాము.

LONDON TRADING AGENCY (Z. R. N)
JULLUNDUR CITY.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల వీరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరు యిస్తే పంపినే చేసి యివ్వబడును



రెడ్డి & కో., (రిజిస్టర్డు)
H. O. గోపాలపురం [తూర్పు గోదావరిజిల్లా]

కుష్ఠు — బొల్లి
సుఖరోగాది చికిత్సానిపుణులు
కేటలాగు వుచితము.

— విజ్ఞప్తి —

మహాశయులారా!

నెల్లూరు మరియు చుట్టుప్రక్కల జిల్లాల వారి సౌకర్యార్థం మా బ్రాంచి ఆఫీసు నెల్లూరు టవును కాపుల్తిలో పెట్టియున్నాము. మా కంపెనీ ఔషధములు కేటలాగులో నిర్ణయించి యుండు ధరలకే మా నెల్లూరు బ్రాంచిలోకూడా తీసు కులసలతో మా ఔషధములే విక్రయించబడును. మాచికిత్సలు పొందిన వారు ఆయుర్వేదము నెల్లూరు బ్రాంచి చేసేలుగా నియమించియున్నాము. కావున మా ఔషధములు కావలసినవారు నెల్లూరు బ్రాంచిలో పుచ్చుకొనుటవలన తరము ఖర్చు కొంత, ఖర్చులు తేయుందును.

పర్యాలోకనం

మూడవ విద్యావిధానంపై రాష్ట్రంలో పెను తుఫానును లేవదీస్తున్నది. అడుగు పెట్టారంభించిన పరిణామాల కాలనుసరించి వ్యతిరేకత వుపాధ్యాయులను ముంచెత్తివేస్తున్నది. ఈ ఆందోళన వుపాధ్యాయులకే పరిమితం కాలేదు. రాజకీయ సంస్థలుకూడా తోడ్పాటు ఇవ్వగలిగాయి. పరిపాలనా వ్యవహారం బలంటీర్లు దౌర్జన్యానికి పాల్పడి ట్రైన్లను అపుచేయడం, దానిపై లాఠీ చార్జీలు, అరెస్టులు, కాల్పులుకూడా పాగినవి. కొందరు మరణించారు. ఈ స్కీమును తక్షణం వుపసంహరించాలని 43 గురు ఎమ్మెల్యేలు అందరిసలహా తీసుకోను ప్రారంభిస్తే సంవత్స రాల వరకు పట్టుకుంటుంది ఒక్క మాటులో కొట్టివేయ రాదు. పార్టీకత స్కీము అమోద ముద్రవేయ్యా పోతే రాజీనామా విస్తారని రాజాజీ బెదిరించా రట కూడా.

రాజాజీ ప్రవేశపెట్టిన ప్రాథమిక విద్యా విధానం జాతీయాలపు కులవృత్తులను పునర్జీవింపచేసే మిషతో ప్రారంభించబడినదని, కులవ్యవస్థను పెంచి పోషిస్తుందని, బాలబాలికల విద్యాన్ని అడుగుకుంటుందని, నిరుద్యోగ సమస్యను ఇది ఎంతమాత్రం పరిష్కరించ జాలదని అనేక మంది విద్యావేత్తలు తమ అసమ్మతిని ప్రకటించారు. శాసనసభలో ప్రతిపక్షాలు కూడా దీన్ని పూర్తిగా వ్యతిరేకించాయి. ఈ స్కీమును రద్దుచేయడం తప్పనిసరిగా అనేకమంది శాసనసభ్యులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.

ఇటీవల కాంగ్రెసు పార్టీలో ప్రాథమిక విద్యా విధానాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదికలో ప్రస్తుత విద్యావిధానంలో అనేక లోపాలున్నాయని, వాటిని సవరించడం అవసరమని పేర్కొన్నారు. ఈ కమిటీ సిఫార్సులను అనుసరించి ప్రభుత్వం ఈ విద్యావిధానాన్ని సవరించడంలో అనుసరించవలసిన పద్ధతులను రూపొందించడం ప్రారంభించింది. ఈ కమిటీ సిఫార్సులు ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఈ స్కీమును అమలు జరపడానికి ఒక సంవత్సరం పట్టవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ విధంగా ఈ స్కీమును అమలు జరపడానికి ఇంకా చాలా సమయం పట్టవచ్చునని తెలుస్తున్నది.

ఈ స్కీమును అమలు జరపడానికి ఇంకా చాలా సమయం పట్టవచ్చునని తెలుస్తున్నది.